కాఫీని ప్రేమించేవారికి ఒక మధురసౌందం-
సిరిటోన్
అప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!
ఈ అద్భుత ఆహార పానీయం మీరెరగని ఖరీదు గుణాలకు తోడు సిరిటోన్ (కాఫీ) తంతస్థితిలోనికి,
సిరిటోన్ పుష్కలమైన కోకోతో కూడ లభిస్తున్నది.

303209

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 275

విజయవాడ, మంగళవారం 7-1-1969 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

రత్నపుష్టి లేహ్యం
బలహీనత వల్ల మనస్సుకు కల్గు కష్టములు, దేహమునకు వార్ధక్య శీఘ్రనమును పోగొట్టి బలం, పుష్టి, తేజస్సు, జ్ఞాపకశక్తి, నరములకు నుంచి నత్తువకల్గించు గొప్ప లేహ్యం. త్వరిత గుణమునకు మా అయః చెందూరంతో కల్పి ఉపయోగించండి పత్యం లేదు: లేహ్యం ధర: రూ. 10 లు, అయః చెందూరం వెల : రు. 5.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి నెం 300. 19, కుమరప్ప మొదలి వీధి. మురుగన్ టాకీస్ సమీపం, మద్రాసు-1. ఫోన్ నెం. 37533

ప్రాథమిక విద్యా వ్యాప్తికై రాష్ట్రాలకు శాయశక్తులా సహాయం

కేంద్ర విద్యామంత్రి సేన్ హామీ

పాఠశాలల గ్రాంట్ల కమీషన్ సాధ్యంకాదని స్పష్టీకరణ: విద్యా సెస్సుకు సమానా చట్టం

హైదరాబాద్, జనవరి 6:

ప్రాథమిక విద్యావిషయంలో రాష్ట్రాలకు చేయగల సహాయం యావత్తు చేస్తానని, ఇది రాజ్యాంగంలోని ఆదేశ సూత్రాలకు చెందిన విషయమని కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణసేన్ హామీ ఇచ్చారు.

శ్రీ సేన్ కేంద్ర విద్యా సలహామండలి స్థాయి సంఘ సమావేశంలో పాల్గొనడానికి నేడిక్కడకు రాగానే పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ యూనివర్శిటీ గ్రాంట్ల కమిషన్ పద్ధతిలో పాఠశాల విద్యకు కూడాఒక గ్రాంట్ల కమీషన్ ఏర్పాటు చేయడం సాధ్యపడదని పాఠశాల విద్య రాష్ట్రాలకు సంబంధించిన విషయం అని ఆయన అన్నారు.

ప్రాథమిక విద్యాభివృద్ధికి విద్యాసెస్సును విధించడానికి దేశ మొత్తానికి ఉపయోగపడే సమానా చట్టం ఏదైనా తయారుచేసే ఉద్దేశ్యం ఉన్నదాఅని ప్రశ్నించగా ఆ విషయం ఆలోచనలో ఉన్నదని శ్రీ సేన్ చెప్పారు.

ప్రాథమిక విద్యా వ్యాప్తికి తగినంతగా నిధులను రాష్ట్రాలేసమకూర్చుకోవలసిఉంటుం దని శ్రీ సేన్ స్పష్టం చేశారు.

ఉచితంగా సెకండరీ విద్య

కేరళ మంత్రి ప్రకటన

త్రివేండ్రం, జనవరి 6 : కేరళలో వచ్చే విద్యా సంవత్సరంనుంచి సెకెండరీ దశ వరకు విద్య ఉచితంగా గరపబడుతుంది.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ కోయా నేడిక్కడ పి.టి.ఐ. విలేఖరితో మాట్లాడుతూ, తొమ్మిది, పది తరగతుల విద్యార్థుల రుసుములు వచ్చే విద్యా సంవత్సరంనుంచి రద్దు చేయబడతాయని తెలియజేశారు.

ఎనిమిదవ తరగతి వరకు ఇప్పుడు విద్య ఉచితంగా గరపబడుతున్నది. తొమ్మిది, పది తరగతుల రుసుములు రద్దు చేయడంవల్ల 4.5 లక్షల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. దీనివల్ల, రాష్ట్ర ఆదాయం 1.3 కోట్ల రూపాయలు తగ్గుతుంది.

ముద్రా గేదెల పెంపక కేంద్రం

ఆంధ్రప్రదేశ్‌లో స్థాపనకు అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్‌లో కూడా 'ముర్రా' గేదెల పోషక కేంద్రం నెలకొల్పబడగల అవకాశం వున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా, కేంద్రప్రభుత్వం నియమించిన "స్థలం ఎన్నిక బృందం" ఆంధ్రప్రదేశ్‌లో ఒక స్థలానికి, మదరాసులో మరొక స్థలానికి సంబంధించిన సాంకేతిక అంశాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

ఈ బృందం నివేదిక అందిన అనంతరం కేంద్రప్రభుత్వం ముర్రా గేదెల ప్రత్యేక కేంద్రం ఏర్పాటును గురించిన నిర్ణయం తీసుకొంటుంది.

ఇది యిలా వుండగా పాడిపశువులకు పౌష్టికాహారం సరఫరాచేసే లక్ష్యంతో ఆ బృందం దబ్బగ్రామ్ ఎన్.పి. సంస్థతో వచ్చే మూడేళ్ళలో రా 82 వేల టన్నుల ఆహారం సరఫరా విషయంలో ఒక ఒప్పందం కుదుర్చుకోవటం అయినది. ప్రత్యేక ఆహారాన్ని 12 సాంద్ర పశుగణాభివృద్ధి ప్రాజెక్టులకు సరఫరా చేయటం జరుగుతుంది.

—:o:—

దొంగనాణాల స్వాధీనం

సి. బి. ఐ. అధికారులచే

న్యూఢిల్లీ, జనవరి 6 : కేంద్ర నేర పరిశోధక సంస్థ అధికారులు ఒక ఉత్తర ప్రదేశ్ గ్రామన్నుని ఇంటినుంచి దొంగనాణాలను, వాటిని తయారు చేయడానికి ఉపయోగించే పరికరాలను స్వాధీనపరచుకొన్నారు.

స్వాధీనపరచుకున్నవాటిలో ఒక రూపాయి, అర్ధ రూపాయి, పావలా కాసులు, వాటిని తయారు చేసే మట్టి దిమ్మలు ఉన్నాయి. నిందితుని అరెస్టు చేయటం జరిగింది.

(యు.ఎన్.ఐ.)

ఖరన్ రాజ షాహన్‌షా ఆర్యమెహర్ (పైపరుసలో ఎడమ నుంచి 4వ వారు) అ. నెం 3న తేదీన భారతప్రధాని శ్రీమతి గాంధీతో చర్చలు జరిపారు

ఉన్మాద చర్యకు ముగ్గురి సజీవ దహనం

తండ్రి, ఇద్దరు కుమార్తెల దగ్ధం

కౌలాలంపూర్, జనవరి 6: ఇక్కడకు 40 మైళ్ళ దూరంలో గల సుంగైలాంగ్ లో నిన్న చలిత్తుడొకడు తన్ను తాను తగులబెట్టుకుంటూ కుమార్తెలిద్దరిని సజీవంగా అగ్నికి ఆహుతిగావించాడు. వారు అగ్నికి ఆహుతిఅయిన యిల్లు కూడా బూడిదపాలయింది. 60 సంవత్సరాల వయస్సుగల యార్డిబిన్‌కస్సాన్‌కు ఒకప్పుడు పిచ్చి ఆసుపత్రిలో వైద్యం చేశారు. అతడు తనయిద్దరు కుమార్తెలను, కుమారుని యింటికి నిప్పు పెట్టడానికి ముందు స్తంభానికి కట్టివేశాడు. కుమార్తెలు 21, 18 సంవత్సరాల వయస్సు గలవారు.

కుమారుడు ఎలాగో తప్పించుకుని ఒక సోదరిని బయటకు తీసుకురాగలిగాడు.అయితే ఆమె ఆసుపత్రిలో చనిపోయింది.

నదుల నీటిని కలుషితం చేసే పరిశ్రమలపై చర్య

త్వరలో పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన : కేంద్ర ఆరోగ్యమంత్రి చంద్రశేఖర్ వెల్లడి

హైదరాబాద్, జనవరి 6:

నదీజలాలను అపరిశుభ్రంచేసే సంస్థలపై చర్య తీసుకునేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు అధికారాలు ఇచ్చే బిల్లు నొకటి త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరుగుతుందని కేంద్ర ఆరోగ్యమంత్రి డా॥ ఎన్. చంద్రశేఖర్ నేడు ప్రకటించారు.

"పరిశ్రమలనుంచి వచ్చే మకిలి— నీటి సరఫరా కలుషితం కావడం" అన్న విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలభారత గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ డా. చంద్రశేఖర్ ఈ విషయం వెల్లడించారు. నీరు కలుషితం కావడాన్ని నిరోధించే కృషి గత 30 సంవత్సరాలలో ఎంతమాత్రం పొందుకు పోనందుకు ఆయన ఆశాభంగం వ్యక్తంచేశారు.

డా. చంద్రశేఖర్ సభకు హాజరు కానందున ఆయన ప్రసంగాన్ని కేంద్రఆరోగ్యశాఖాధికారి పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగాల ఉపసలహాదారు శ్రీ దొరైరాజు చదివి వినిపించారు.

పబ్లిక్‌హెల్త్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు ప్రొఫెసర్ సి. హెచ్. ఖాలీ సభకు అధ్యక్షత వహిస్తూ, పరిశ్రమలు విడిచి పెట్టే కోట్లాది గాలన్ల మకిలివల్ల నీటి సరఫరాలు కలుషితమవుతున్నాయనీ, త్రాగే నీటిలో పెట్రోలియం పదార్థాలు ఏ మాత్రంకలిసినా పదేళ్లలో పుట్టకురుపు వస్తుందనీ అన్నారు.

ఈ సందర్భంలో శాస్త్రవేత్త, ఇంజనీరు, పారిశ్రామికవేత్త, ప్రజారోగ్యశాఖ అధికారులు నదీజలాల సద్వినియోగంలో పని చేయడం అవసరమనీ చంద్రశేఖర్ తమ ప్రసంగంలోసూచించారు. హైదరాబాద్ నగరంలోని సింథటిక్ (డ్రగ్స్) సంస్థ, తమ ఫ్యాక్టరీనుంచి వచ్చే మకిలి సమస్యను సొంత పద్ధతిలో పరిష్కరించుకున్నందుకు ఆయన ప్రశంసించారు.

పరిశ్రమలమకిలిని నదులలోకి విడువడంపై నిషేధం విధించడం వల్ల ఈ సమస్య పరిష్కారం కాదనీ, వ్యర్థ పదార్థాలను నదులలో విడిచి పెట్టే ముందు వాటిలో ఉండే దోషాలను పరిహరించవలసిన ఆవశ్యకతను పరిశ్రమలకు నచ్చ చెప్పాలని మంత్రి అన్నారు.

నీటి సరఫరాలను పరిశుభ్రం చేసేందుకు 30 ఏళ్ల క్రితం నెల్లూరు జిల్లాలో ప్రప్రథమంగా పరిశోధనా కృషిని చేపట్టడం, అట్టే ఖర్చులో నిమిత్తం లేకుండా నీటిని పరిశుభ్రం చేసే పద్ధతిని 15 సంవత్సరాలక్రితం గుంతకల్లులో ప్రదర్శించడం జరిగినా, అవసరమైన చోట్ల నీటిని పరిశుభ్రపరిచే యంత్రాలు దేశంలో ఇంతవరకు ఏర్పాటు కాలేదని డా. చంద్రశేఖర్ వివరించారు.

తిరుపతి దేవస్థానం కొత్త ఆఫీసరు

శ్రీ చంద్రమౌళిరెడ్డి

హైదరాబాద్, జనవరి 6 : నల్గొండ జిల్లాకలెక్టరు శ్రీ ఎం. చంద్రమౌళిరెడ్డిని, తిరుమల—తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా శ్రీ కె. ఉమాపతి స్థానే నియమించారు.

—:o:—

బీహారు ప్రభుత్వం లాటరీ

పాట్నా, జనవరి 6 : బీహారు ప్రభుత్వం రాబడిని పెంచుకొనడానికిగాను లాటరీలను నిర్వహించ దలుస్తున్నది. మద్రాసు, హర్యానా పద్ధతిలో బహుశా వచ్చే ఏప్రిల్‌నుంచి ఇవి ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

పాలఘాట్ జిల్లా గ్రామంలో శివాలయంపై ఆఘాయిత్యం

కాలికట్, జనవరి 6:

పాలఘాట్ జిల్లా, పోరుకాలూ గ్రామంలోని కడుంగపురంలో గల శివ దేవాలయాన్ని గత శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని, నేడిక్కడకు వార్త అందింది.

ఈ చిన్న దేవాలయం గోపురం నేలమట్టం చేయబడిందని, తలుపులు బద్దలు కొట్టబడినవని తెలియవచ్చినది.

దుండగులు శివలింగాన్ని గర్భాలయం నుంచి పెరికివేసి బయట పారవేశారు.

శనివారం రాత్రి బాగా పొద్దు పోయే వరకు ఆలయంలో భజనలు, పూజ జరిగాయి. గ్రామస్థులు నిన్న ఉదయం లేచి చూసేసరికి దేవాలయం నేలమట్టమై ఉండడం కనిపించింది.

గ్రామంలో గట్టి సాయుధ రిజర్వు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

'అర్చనా స్వేచ్ఛ' కోసం గత నవంబరులో దేవాలయ రక్షక సంఘం ఆందోళన జరిపిన అంగాడిపురం తాలి దేవాలయానికి ఈ గ్రామం సుమారు అయిదు మైళ్ల దూరంలో ఉన్నది.

నేరస్థులను పట్టుకోవడానికి ప్రభుత్వం గట్టి చర్యలు గైకొనాలని మలబార్ దేవాలయ రక్షక సంఘ ప్రతినిధి ఒకరు కోరారు.

తేరళలో ఉద్యోగుల జీతాలబిల్లు పెరుగుదల

తిరువేంద్రం, జనవరి 6 : కేరళప్రభుత్వంలో జీతాలకింద వ్యయం 1965—66 లో కంటే 1968—69 లో 26.23 కోట్లు హెచ్చుగా ఉందని ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ నేడు శాసనసభలో చెప్పారు. కేంద్రంతోపాటు కరువుభత్యం వగైరాలు పెంచినందున సాలుసరి అదనపు వ్యయం 24 కోట్ల 47 లక్షల రూ.లు అని వివరించారు.

నక్సల్ బరీవాదులచే జిల్లా యుద్ధ శిక్షణ

శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాలలో స్థితి: స్వతంత్రపార్టీ నాయకుడు లచ్చన్న వివరణ

రాజమండ్రి జనవరి 6:

నక్సల్ బరీ కార్యకలాపాలలో శిక్షణ పొందిన పశ్చిమబెంగాల్, ఒరిస్సాలకు చెందిన కమ్యూనిస్టు విప్లవకారులు, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాలలోని పరిహద్దు తాలూకాలలోకి దొంగచాటుగా ప్రవేశించి, అక్కడి తమ 'సానుభూతి పరుల'కు గెరిల్లా యుద్ధంలో శిక్షణ గరపుతున్నారని, ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ గొతు లచ్చన్న యిక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కమ్యూనిస్టు విప్లవకారులు కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన తమ సానుభూతి పరులను పోగుచేసి, శ్రీకాకుళంలోని సాంద్రారణ్య ప్రాంతాలలో శిక్షణ ఇస్తున్నారని ఆయన తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాలలో నియమించబడిన ప్రత్యేక సాయుధ పోలీసులు అమాయకులను హింసిస్తున్నారని, అరెస్టు అయిన వారిలో కమ్యూనిస్టులు దాదాపు లేనే లేరని ఆయన ఆరోపించారు.

కమ్యూనిస్టు అగ్ర నాయకులందరూ అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారని, ఇంతవరకు అరెస్టు కాలేదని శ్రీ లచ్చన్న చెప్పారు.

పార్వతీపురం, సాంపేట తాలూకాలలో హత్యలు, బందిపోట్లకు దారితీసిన నక్సల్ బరీ పద్ధతి కార్యకలాపాలను పోలీసులు పూర్తిగా తుడిచిపెట్టలేకపోవడం విచారకరమని ఆయన అన్నారు.

ప్రభుత్వం కమ్యూనిస్టులకు భూమి, అత్యవసర వస్తువులు పంచిపెట్టిందని, నిజమైన బాధితులకు ఇది సంతృప్తి కలిగించిందని ఆయన ఆరోపించారు.

—:o:—

నేపాల్‌కు వెళ్ళే సరుకులు

కలకత్తాలో కస్టమ్స్‌చే నిలిపివేత

ఖాట్మండూ, జనవరి 6 : కలకత్తా కస్టమ్స్ వారు స్వాధీనం చేసుకున్న 2 కోట్ల రూపాయల విలువైన సరుకులను వెంటనే విడుదల చేయాలని నేపాల్ వాణిజ్య మండలి కోరింది. తేవు అధికారులు నేపాల్ వ్యాపారులను ఈ సరుకుల విషయంలో వారికి విదేశీమారక ద్రవ్యం ఎట్లా లభ్యమైనదీ తెలియజేయమని అడిగారు.

వ్రాసిన 28 ఏళ్ళకు పోస్టు చేస్తున్న ఉత్తరాలు

లండన్, జనవరి 6 : 28 సంవత్సరాల క్రితం వ్రాసిన ఉత్తరాలకట్టను కల్నల్ విలియం హిల్ నేడు పోస్టు చేస్తారు.

జర్మనీవారి పురోగమనానికి ముందుగా సపాక్ రెజిమెంటు ఫస్ట్ బెటాలియన్‌వారు డంకర్క్‌కు తిరోగమిస్తున్న తరుణంలో 1940 మేలో ఆ ఉత్తరాలను వ్రాయడం జరిగింది.

బెటాలియన్ ఎడ్జుటెంట్ కల్నల్ హిల్ 50 ఉత్తరాలను పోస్టు చేశారు. అయితే వాటిని గొనిపోతున్న లారీని జర్మనులు పట్టుకున్నారు. అయితే అవి బాన్‌లో అలా ఉండిపోయాయి.

గత నవంబర్‌లో జర్మన్ మాజీ సైన్యాధికారి జోసెఫ్ కెల్లర్ వాటిని బ్రిటిష్ రాయబార కార్యాలయం ద్వారా కల్నల్ హిల్‌కు అందజేశారు. 23 ఉత్తరాలు నేడు పోస్టు చేయబడుతున్నాయి. మిగిలినవి వ్రాసినవారు యుద్ధంలో నిహతులయిన కారణాన పోస్టుచేయడం లేదు.

విద్యార్థుల కులం సంగతి: మహారాష్ట్ర నిర్ణయం

బొంబాయి, జనవరి 6 : విద్యా సంస్థల రికార్డులలో వెనుకబడిన వర్గాలవారికి మినహా మిగిలిన విద్యార్థులకు రికార్డులలో కులము—తెగకు సంబంధించిన వివరాలు ఉండరాదని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

దాక్షాణి గ్రామంలో పోలీసుల విడిది పైనక్సలైట్లదాడి, కాల్పులు

అనేక ఇళ్లకు నిప్పు : పోలీసులచే 7 రౌండ్లు ఎదురు కాల్పులు

విజయనగరం, జనవరి 6: శ్రీకాకుళంజిల్లా కురుపంపోలీసుస్టేషన్ ప్రాంతంలోనికొండలపై గల దాక్షాణి అనే గిరిజన గ్రామంలో ఈ 4వ తేదీ అర్ధరాత్రి ప్రత్యేక సాయుధ పోలీసులకు నక్సలైట్లకు మధ్య తుపాకి కాల్పులు జరిగినట్లు ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది.

పోలీసులు నాలుగు వరుసలు తుపాకులు రెట్టించి కాల్చారు. ఖాళీగా ఉన్న రెండు వరుసల ఇళ్లకు దాడిచేసినవారు నిప్పు పెట్టారు. పోలీసులపై ఇంకో తడవ కాల్చారు. ఈసారి పోలీసులు మూడు వరుసలు కాల్చారు. పోలీసులలో ఎవరూ దెబ్బతినలేదు. అవతలవారికి ఏమైనా తగిలిందోలేదో అర్ధరాత్రి ఆనుసందున అధికారులు చెప్పజాలకున్నారు. ఆ గ్రామానికి పోలీసు బందోబస్తు అధికంగా సంపజబడింది.

నక్సలైట్లకు కంచుకోటగా భావించబడుతున్న దాక్షాణి గ్రామంలో సాయుధ పోలీసులు డిశంబరు 30వ తేదీన పోలీసు చౌకీని ఏర్పాటుచేశారు. దానిలో కమ్యూనిస్టులు ఆ ప్రాంతాన్ని విడిచివెళ్ళారు. అయితే నక్సలైట్లు ఈ 4వ తేదీ అర్ధరాత్రి అకస్మాత్తుగావచ్చి ఆ గ్రామంలోని పాటశాలపైదాడి జరిపి దానికి నిప్పు అంటించారు. పోలీసులు ఆ భవనంలోంచి బయటకు వచ్చి ఆయుధాలు చేపట్టారు. కమ్యూనిస్టులు పోలీసులపై కాల్పులు జరిపారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు నాలుగు రౌండ్లు ఎదురు కాల్పులు జరిపారు. రెండవసారి కమ్యూనిస్టులు కాల్పులు జరపడం మళ్ళీ పోలీసులు కాల్పులు జరపడం తటస్థించింది. ఈ కాల్పులలో పోలీసులెవరూ గాయపడలేదు. దాక్షాణి గ్రామానికి అదుపు పోలీసు దళాలు తరలించబడినవి.

ఏజెన్సీ ప్రాంతంలోని కొన్ని గ్రామాలపై గిరిజనులు ఇలా సాయుధ దాడి జరపడం గత కొన్ని వారాలలో ఇది ఏడవసారి.

హైదరాబాద్‌నుంచి పి.టి.ఐ. వార్తా సంస్థ ఇలా తెలియజేస్తున్నది : వివిధ నేరాలకుగాను పోలీసులు 261 మంది గిరిజనులను ఇంతవరకు అరెస్టు చేశారు. గత ఏడాది డిసెంబర్ నెలలో ప్రజ్వరిల్లినప్పటినుంచి పోలీసులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు గిరిజనులు హతులైనారు. గిరిజనులు అన్ని సందర్భాలలోనూ చీకటి చాటున పారిపోగలిగినందున పోలీసు చర్య కారణంగా గాయపడినవారి సంఖ్య ఖచ్చితంగా తేల్చడం సాధ్యంకాదని అధికార వర్గాలవారు చెప్పారు.

కర్నూలు ప్రాంతాలకు తరలించబడిన ప్రత్యేక సాయుధ పోలీసు పటాలాలు, తరచుగా నీరిసేత కార్యకలాపాలు సాగిస్తున్నవని వారు అన్నారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులోని సాంద్రారణ్య ప్రాంతాలలోని దాగుడుస్థలాలపై దాడులు జరిపి పోలీసులు ఆయుధాలు, విల్లంబులు స్వాధీనపరచుకున్నారు.

పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేం

(మిగతా 2 వ పేజీలో)

బలిమెల ప్రాజెక్టుకు అదనపు వ్యయం

ఆంధ్రకూడా సగం భరించాలని ఒరిస్సా ముఖ్యమంత్రి సింగ్‌దేవ్ సూచన

బోలంగిర్, జనవరి 6: సవరింపబడిన అంచనాల ప్రకారం బలిమెల ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చును ఒరిస్సాతో సమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా భరించే విషయం శనివారు బలిమెల కంట్రోలు బోర్డు జనవరి 23 వ తేదీన సమావేశమైనప్పుడు చర్చకు రాగలదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ నిన్న ఇక్కడ తెల్పారు.

లోగడ ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఒప్పందంలోని కొన్ని లోపాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అదనంగాఅయ్యేరు 9 కోట్ల ఖర్చులో తన సగంవాటా భరించడానికి ఇష్టపడటం లేదని కూడా శ్రీ సింగ్ దేవ్ ఇక్కడకు సుమారు 30 మైళ్ల దూరంలోనిదుంగ్రిపల్లి వద్ద ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ వివరించారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 24 కోట్లు ఖర్చు కాగలదని అదిలో అంచనా వేయబడిందనీ, ఒప్పందంప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందులో సగం భరించవలసి ఉన్నదనీ ఆయన తెల్పారు.

అయితే ధరల, కూలీల పెరుగుదల మూలముగా ఈ ప్రాజెక్టు నిర్మాణానికిరు. 33 కోట్లు ఖర్చు కాగలదని సవరణ అంచనాలు తెల్పుతున్నాయనీ, అదనంగా అయ్యే ఖర్చులో న్యాయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సగం భరించాలనీ కూడా శ్రీ సింగ్‌దేవ్ అన్నారు.

—:o:—

కవుల ఊరేగింపు

రావర్పుండ, జనవరి 6 : ఎత్రికంపై అంక్షలకు నిరసనగా సెషవర్‌లోని రచయితలు, కవులు నిన్న వూరేగింపు జరిపారు. "మా కలాన్ని మాకు తిరిగి ఇవ్వండి" "రచయితలను కవులను విడుదల చేయండి" అనే నినాదాలు గల అట్టలను వీరు ప్రదర్శించారు.

సంక్రాంతికి 10% రిబేటు
"కాపు ఫాబ్రిక్స్"
చేనేత వస్త్రముల అమ్మకంపై
3-1-69 నుండి 13-1-69 వరకు
మా అన్ని విక్రయశాలల్లోనూ, ఈ సంఘమునకు అనుబంధించబడిన అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘములలోనూ లభించును.
కావలసిన చేనేత వస్త్రములను ఇప్పుడేకొని రూ 1 కి 10 పైసల ఆదా చేయండి
గమనిక: 12వ తేదీ ఆదివారముకూడ అన్ని డిపోలు ప్రత్యేకముగా తెరచియుంచబడును.
ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్
విజయవాడ - 3

వాయిదాలచెల్లింపు పెట్రాన్విస్టర్
రు. 320 ఎలువ
ప్రపంచ ప్రఖ్యాత
సన్ డిరెక్స్ 3 బ్యాం
ఆల్ వరల్డ్ పోర్టబుల్
ట్రాన్విస్టర్ నెలకు రు.10 చెల్లింపు పద్ధతిపై పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. నేడే వ్రాయండి.
JAPCO, (E-10)
P.O. Box 1382, Delhi-6.

ప్రకటన

గవర్నమెంటు లాటరీలు

రు.20,00,000లును 1500ప్రయిజులు. పంజాబు, కేరళ, హర్యానా, నైహతి గవర్నమెంటు లాటరీలు టిక్కెట్టు 1కి రు. 1.20 పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ గవర్నమెంటు లాటరీలు టిక్కెట్టు 1కి రు. 2.20 మీకు కావలసిన టిక్కెట్లకు దిగువ అడ్రసుకు మనీ యార్డర్లు పంపండి. బి. రామకృష్ణ, డిస్ట్రిబ్యూటరు, సాలూరు, శ్రీకాకుళం జిల్లా, ఎ.పి.

ప్రకటన

తేది. 6—1—1969 నుండి ఈ దిగువ నుదహరించినవారిని ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మా న్యూస్ వెండరుగా నియమించడమైనది.

పేరు ఊరు జిల్లా
శ్రీ వి. సుబ్బారావు శ్రీశైలం కర్నూలు

మేనేజరు, ఆంధ్రపత్రిక.

సెంట్రల్ కోల్ మైన్స్ రెస్క్యూ స్టేషన్స్ కమిటీ, ధన్‌బాద్.

సింగరేణి (ఆం.ప్ర)వద్ద మైన్స్‌రెస్క్యూ స్టేషన్ సిబ్బంది నివాస గృహములకు నీటిసరఫరా, సానిటరీ ఇన్‌స్టలేషనులకును, సింగరేణి (ఆం.ప్ర.)వద్ద మైన్స్ రెస్క్యూ స్టేషన్‌వద్ద రోడ్లు, డ్రైనేజి, కల్వర్టుల నిర్మాణమునకు గాను సీలువేసిన టెండర్లు స్వీకరించు గడువు 10-1-1969 తేదీ వరకు పొడిగించబడినది. ఇతర వివరములలో మార్పులేదు.

davp. 691(44)/68

భారత ప్రభుత్వము

ట్రాన్స్‌పోర్టు & షిప్పింగ్ మంత్రిత్వ శాఖ

మైషర్ పోర్టు సర్వేఆర్గనైజేషన్

ఒక సరంగ్—కమ్—నావిగేటింగ్ ఆఫీసర్ కావలెను. జీతంస్కేలు:—రూ. 335—15—425—మరియు సాధారణ అలవెన్సులు అర్హతలు:— మెట్‌హోమ్ రెడ్ స్టీమ్‌షిప్ యొక్క యోగ్యతకల సర్టిఫికేట్ కలిగియుండవలెను. వయసు:—గరిష్ట ప్రమాణము 40 సంవత్సరములు.

షెడ్యూలు కులములు/తెగలు మరియు యితర ప్రత్యేక వర్గములవారికి ఈసరినియామకములలో గరిష్ట వయోపరిమితిలో ప్రభుత్వ నిబంధనల ననుసరించి సడలింపు వుండగలదు.

ప్రభుత్వ ఉద్యోగములో వుంటున్న వారు తమ పై అధికారి ద్వారా దరఖాస్తు చేయవలెను. షెడ్యూలు కులములు/ తెగలఅభ్యర్థులకు ఈ ఉద్యోగము కేటాయించబడినది. వారు లభించనిచో రిజర్వు కానిదిగ పరిగణించబడును. సర్టిఫికేట్లు యితర యోగ్యతాపత్రముతో దరఖాస్తులు సీనియర్ మెరైన్‌సర్వేయర్, కాస్టమ్స్ హౌస్, 4వ అంతస్తు, కరీంభాయ్‌రోడ్, బల్లార్డ్ ఎస్టేట్, బొంబాయి—వారికి ఈప్రకటన తేదీ లనాయతు 15రోజుల లోగా చేరునట్లు పంపవలెను.

davp 625(21)/68

శ్రీ కె. శ్రీనివాసాచారి, యు డి సి. నేవల్ బేస్, విశాఖపట్నం వారికి

నోటిసు

ఎన్క్వయిరీ ఇంతవరకు సమక్షమునకు 3 డిశంబరు 68వ తేదీన హాజరుకమ్మని కోరుతూ 20 నవంబరు 1968 తేదీతోగల మెమొను అఫిషియల్ రికార్డులోగల నీ చిరునామాకు "రిజిస్టర్డుపోస్టు అక్నాలెడ్జి మెంటు డ్యు"తో నీకు పంపబడినది. సదరు మెమొ పోస్టల్ అధికార్లచే నీకు డెలివరి కాకుండగనే త్రిప్పిపంపివేయబడినది.

2. కావున నీ పరోక్షములో విచారణ జరిపి, నీవు డ్యూటీ నుంచి 8 మార్చి 68 నుంచి 17 ఏప్రిల్ 68 వరకును, 22ఏప్రిల్ 68 నుంచి 4 మే 68 వరకును, 8 మే 68 నుంచి 20 మే 68 వరకును, 23 మే 68 నుంచి ఈ తేదీవరకును అనుమతిలేకుండా గైర్హాజరైనట్లు బుజువుకాబడి నీ మీద ఛార్జి మోపబడినది.

3. ఈ తేదీ లగాయతు ఒక నెలలోగా నిన్ను సర్వీసునుంచి ఎందుకు తొలగించకూడదు అనుదానికి తగిన సంజాయిషీ సకారణముగ యిచ్చుకొనవలెను. ఈ నోటీసుకు నిర్ణీతకాల పరిమితిలోగా ఎటువంటి సమాధానము రానంతట "సర్వీసునుంచి తొలగింపు" చర్య నీపైన తీసుకొనబడును.

ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ - ఇన్-చీఫ్
హెడ్ క్వార్టర్స్, ఈస్టర్న్ నేవల్ కమాండ్,
విశాఖపట్నము.

రక్షణ ఉత్పత్తుల్లో స్వావలంబన

1974నాటికి సాధ్యం: మంత్రి మిశ్రా వివరణ

కలకత్తా, జనవరి 6:

రక్షణకు అవసరమైన 'కీలకవస్తువు'లు చాలా వాటివిషయంలో భారత్ 1974 నాటికి స్వయం శక్తివంతం కాగలదని రక్షణ ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడిక్కడ చెప్పారు.

పత్రికా విలేఖరులతో మాటాడుతూ దేశం ఇప్పుడు ఎలాంటి అవాంతరాన్నైనా ఎదుర్కొనగల స్థితిలో ఉన్నదని, 1962 నాటి స్థితికి 1968 నాటి స్థితికి పోలికే లేదని ఆయన అన్నారు.

మొదటి రక్షణ ప్రణాళిక (1964—68) నిర్వహణ తీరు, రక్షణ రంగంలో ప్రగతి పట్ల తమకు సంతృప్తి కలిగించిందని, ఈ ప్రణాళిక కన్నా కొద్దిగా పెద్దదిగా ఉండగల రెండవ ప్రణాళిక నిర్వహణ, మొదటి ప్రణాళిక ఏర్పరచిన ప్రాతిపదిక దృష్ట్యా మెరుగుగా ఉండగలదనీ భావించబడుతున్నదని ఆయన వివరించారు.

ఇటీవల బొంబాయిలో ప్రధానిచే జల ప్రవేశం చేయబడిన మొదటి యుద్ధ నౌకగాక, 1973 నాటికి మరో రెండు నిర్మించబడగలవని ఆయన తెలిపారు.

రక్షణ ఉత్పత్తిలో దేశీయ వస్తువులు వినియోగం విషయంలో సాధించిన ప్రగతిని గురించి ప్రస్తావిస్తూ, ప్రస్తుతం అరవై శాతం పరికరాలు దేశంలోనే తయారు చేయబడుతున్నవని, 1971 నాటికి మిగ్‌లు పూర్తిగా దేశీయ వస్తువులతోనే నిర్మితమవుతాయని ఆయన వివరించారు.

జిల్లాలకు కొత్త కలెక్టర్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : రెవెన్యూ బోర్డు జాయింట్ సెక్రెటరీ శ్రీ ఆర్. గ్రూవర్‌ను నల్గొండజిల్లా కలెక్టరు, జిల్లా మేజిస్ట్రేటుగా నియమించారు. ఈ జిల్లా కలెక్టరుగా ఉన్న శ్రీ ఎం. చంద్రమౌళిరెడ్డిని తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా నియమించారు.

తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా ఉన్న శ్రీ కె. ఉమాపతిని తూర్పు గోదావరిలో జిల్లా రెవెన్యూ ఆఫీసరుగా నియమించారు. ఆ పదవిలో ఉన్న శ్రీ ఎం.ఎన్. రాజాజీని రెవెన్యూ బోర్డు జాయింట్ సెక్రెటరీగా శ్రీ గ్రూవర్ స్థానే నియమించారు.

సాధారణ పరిపాలనాశాఖ (రాజకీయం) డిప్యూటీ సెక్రటరీగా ఉన్న శ్రీ పి. కె. దొరైస్వామిని పరంగల్లు జిల్లాలో జిల్లా మేజిస్ట్రేటుగాను, కలెక్టరుగాను నియమించారు. ఆ స్థానంలో ఉన్న శ్రీ టి. వేదాంతం సర్వీసును కేంద్రప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్‌లో జనాభా లెక్కల ఆఫీసరుగా నియామకానికి అప్పగించారు. శ్రీ దొరైస్వామి స్థానే కేంద్ర సర్వీసునుంచి వస్తున్న శ్రీ ఎ. వల్లియప్పన్‌ను నియమించారు.

శ్రీ మహమ్మద్ అబ్దుల్ వహీద్ సెలవు నుంచి రాగానే కంనగర్ కలెక్టరుకు పీ.ఎ. గా నియమితులైనారు.

శ్రీమతి డి.ఎం. డిరెజెల్లో సాధారణ పరిపాలనా శాఖలో రాష్ట్ర పరిపాలనా నివేదిక ఆఫీసరుగా నియమితులైనారు.

—:o:—

యుగోస్లావియా నృత్య బృందం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : యుగోస్లావియాకు చెందిన 14 మంది సభ్యులుగల నృత్య బృందం ఇక్కడకు నవంబర తేదీన వస్తున్నారు.

రవీంద్రభారతిలో 11వ తేదీ సాయంత్రం 6.30గంటలనుంచి8.30 గంటలవరకు నృత్య ప్రదర్శన చేస్తారు. కాలోనేవస్ నేషనల్ థియేటర్‌కు చెందినది ఈ బృందం. ఈ సంస్థ 1860 లో ఏర్పాటయింది.

వివిధములయిన నృత్యాలను వీరు ప్రదర్శిస్తారు. ప్రదర్శనకు 10, 5, 3 రూపాయలు టిక్కెట్టుగా నిర్ణయించారు. రవీంద్ర భారతిలో నవంబర తేదీ ఉదయంనుంచి అడ్వాన్సు బుకింగ్ ఉంటుంది.

—:o:—

శ్రీ పీడతల రంగారెడ్డి

హైదరాబాద్, జనవరి 6 : శాసనసభాధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి జనవరి 8 వ గిద్దలూరు నుంచి విజయవాడ చేరతారు. 9 వ తేదీ ఉదయాన ఘంటశాల వెడతారు. సాయంకాలంఅవనిగడ్డలో జరుగు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సప్తతి పూర్తి కృతజ్ఞతలో పాల్గొంటారు. 10 వ తేదీకి తిరిగి గిద్దలూరు వెడతారు.

—:o:—

మంత్రి శ్రీ సత్యనారాయణరావు

హైదరాబాద్, జనవరి 6 : విద్యుత్ శాఖామంత్రి శ్రీ సత్యనారాయణరావు ఈనెల 7 వ విమానంలో కొచ్చిన్ వెడతారు. 14 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డి

హైదరాబాద్, జనవరి 6 : వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈనెల 10 కర్నూలు వెడతారు. మరునాడు పత్తి ఉత్పత్తిదారుల సభలో పాల్గొని రాత్రికి రాజధానికి తిరిగివస్తారు.

గాంధీజీ సాహిత్య పఠనావశ్యకత

రాష్ట్ర గవర్నర్ వివరణ

హైదరాబాద్, జనవరి 6 : గాంధీ శతజయంత్యుత్సవాల సందర్భంగా వెలువరించిన గాంధి సాహిత్యాన్ని పఠించవలసిందిగా ప్రజలకు రాష్ట్ర గవర్నరు శ్రీ ఖందూభాయ్ దేశాయ్ నిన్న విజ్ఞప్తి చేశారు. జాతి పితబోధించిన విధంగా శీలసంపదను రూపొందించాలన్నారు. అఖిలభారత పారిశ్రామికప్రదర్శనలో గాంధి దర్శన్‌కు ఆయన ప్రారంభోత్సవం చేశారు. కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు అధ్యక్షత వహించారు.

ఎట్టి సంఘర్షణ లేకుండా సాంఘిక, ఆర్థిక మార్పులు తీసుకుని రావచ్చునని గాంధిజీ నిరూపించారన్నారు.

దక్షిణాఫ్రికానుంచి గాంధిజీ భారత్‌కు తిరిగి వచ్చిన కాలంతో వర్తమాన పరిస్థితి సరిపోలిస్తే గాంధిజీ దేని కోసం కృషిచేశారో విదితం కాగలదన్నారు. నాడు బ్రిటిష్‌వారు భారతీయులను మానవులుగా పరిగణించక హీనంగా చూశారు. పాశ్చాత్య జీవిత వ్యామోహం ప్రభావం ఎక్కువగా ఉండేది. మనం మన సంస్కృతీసంప్రదాయాన్నేవిస్మరించాము. నాటి బాల నేటి ప్రధాని. అది గాంధిజీ బోధనల ఫలితమేనన్నారు.

గాంధీజీ బోధనలను విస్మరించిన నాడు మనకు ప్రమాదాలు ప్రారంభం కాగలవన్నారు.

ఎగ్జిబిషన్ సంఘంవారు చేస్తున్న కార్యకలాపాలను మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రస్తావించారు.

శ్రీ సి.వి. చారి ఆహూతులకు స్వాగతం చెప్పారు.

సర్వోదయ ప్రచారక సంస్థ సంచాలక్ శ్రీ బిర్జిచంద్‌చంధారి నివేదిక సమర్పించారు.

శ్రీ శ్రీధర్‌రామన్ నాయక్‌కూడా ప్రసంగించారు. గాంధి సదన్‌కు సంబంధించిన వివిధ భాగాలకు గవర్నరు ప్రారంభోత్సవం చేశారు.

ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన తీరును గవర్నరు ప్రశంసించారు.

బాలల రైలు ప్రయాణం అనంతరం పత్రికా విలేఖరులతో ముచ్చటించారు. మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ఆయన వెంట ఉన్నారు.

గాంధి దర్శన్ ఏర్పాటు చాలా బాగున్నదన్నారు.

—:o:—

బంగెడ్పూర్, జనవరి 6 : ఇరాన్ రాజదంపతులు ఈ మధ్యాహ్నం విమానంలో, 12—30కు ఉదయపూర్‌నుంచి ఇక్కడికి రాగానే ప్రజలు ఘనమైన స్వాగతం ఇచ్చారు.

1968 డిసెంబర్ 28 వ తేదీన అఖిలభారత నిమ్నజాతుల మహాసభ ఊరేగింపులో పాల్గొన్న లంబాడీ వనితలు.

రైతులకు రు. 100 కోట్లు దీర్ఘకాలిక ఋణాలు

సహకార బ్యాంకులద్వారా లభించేసూచన

న్యూఢిల్లీ, జనవరి 6.

దేశంలోని రైతులకు సహకారరంగం ద్వారా 1969 జూన్‌లో అంతమయ్యే సహకార సంవత్సరంలో 100 కోట్ల రూపాయల మేరకు దీర్ఘకాలిక ఋణాలు ఇస్తారు.

1967—68లో 78 కోట్ల రూపాయల మేరకు అటువంటి ఋణాలు ఇచ్చారు.

ఇది గాక సహకార సంస్థలు 450 కోట్ల రూపాయల మేరకు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు వ్యవసాయదారులకు ఇవ్వగలవని భావించబడుతున్నది.

డిసెంబర్ చివరి వారంలో బొంబాయిలో జరిగిన అఖిలభారత భూమి అభివృద్ధి బ్యాంకుల సహకార సంఘం సమావేశంలో భూమి అభివృద్ధి సహకార బ్యాంకుల డిబెంచర్లద్వారాదీర్ఘకాలిక వ్యవసాయ ఋణాలకు కార్యక్రమం రూపొందించారు.

అభివృద్ధి ప్రయోజనాలకు రైతులకు దీర్ఘకాలిక ఋణసౌకర్యాలు కల్పనలో దేశంలో భూమి అభివృద్ధి సహకార బ్యాంకులు ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నవి.

పెక్కురాష్ట్రాలలో కొత్తగా నిటారుదల క్రిందకుతెచ్చిన ప్రాంతాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించే ప్రాంతాలలో చిన్న నీటిపారుదల, భూమి అభివృద్ధి వగైరా అభివృద్ధి కార్యక్రమాలకే ప్రధానంగా ఋణాలు ఇస్తున్నాయి.

వియత్నాం మంత్రి కారుపై బాంబు ప్రయోగం

డాక్టర్ ఎమిన్ గాయాలు

సైగాన్, జనవరి 6: దక్షిణ వియత్నాం విద్యామంత్రి డాక్టర్ ఎమిన్‌ట్రికారుపై నిన్న నేలబాంబు విసరబడినప్పుడు ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

అధ్యక్షుడు భవనానికి కొన్ని వందల గజాల దూరంలో గుయినాడు వీధిలో ఈ బాంబు వల్ల డాక్టర్ ప్రయాణం చేస్తున్నకార్లు రెండు కారు డ్రయివరు మధ్యణించాడని ఇంకా తీవ్రంగా గాయపడ్డాడని పోలీసు నిధి చెప్పారు.

చేతిబాంబు విసిరిన వ్యక్తి తప్పించుకుపోయాడు.

అయూబ్ ప్రభుత్వం వైఫల్యం

అస్గర్‌ఖాన్ వివరణ

కరాచీ, జనవరి 6:అయూబ్‌ఖాన్‌కు ప్రధాన ప్రతిపక్షం ప్రత్యర్థులలో ఒకరైన అస్గర్‌ఖాన్ నిన్న ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు 15 వేలమంది గుంపు స్వాగతం యిచ్చారు. వీరిలో చాలామంది విద్యార్థులు, రాజకీయ కార్యకర్తలు. వీరు కరాచీ రైల్వే స్టేషన్‌వద్దనే రేవుకడనుంచి అస్గర్‌ఖాన్‌లోపాటు పూలజల్లింపుగా జిన్నా సమాధికి వెళ్ళారు.

అక్కడ అస్గర్‌ఖాన్ ప్రసంగిస్తూ అయూబ్‌ఖాన్ ప్రభుత్వం ప్రజల అభిమతాలకు అనుగుణంగా వ్యవహరించడం లేదని, కాని తనకుమాత్రం పదవీకాంక్ష లేదని అన్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సప్తతి పూర్తుత్సవం

అవనిగడ్డ, జనవరి 6 : కృష్ణా జిల్లా అవనిగడ్డలోని గాంధి క్షేత్రంలో రైతు పెద్ద శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సప్తతి పూర్తి పర్వదినాన్ని దివిసీమ వైజ్ఞానిక సాంస్కృతిక సమితివారు ఈ నెల 9వ తేదీ సాయంకాలం 4—30 గంటలకు జరుపుతారు. సభాపతి శ్రీ వి. సుబ్బారెడ్డి, శాసనసభ అధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి, మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ప్రభృతులు పాల్గొంటారు.

షాద్‌నగర్ సమితిలో

హైదరాబాద్, జనవరి 6 : మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ బ్లాకులో వర్తమాన సంవత్సరంలో ఉపాధికి ఉపయోగపడే 60 పథకాలు కేంద్రాల నిర్వహణకు రాష్ట్రప్రభుత్వం రూ. 30,600 మంజూరుచేసింది. ఈ మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వానికి కేంద్ర మంజూరు చేసింది.

నెల్లూరులో టీచర్ల నిరాహారదీక్ష

నెల్లూరు, జనవరి 6: నెల్లూరు జిల్లాలోని పంచాయితీ సమితులలో పని చేసే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరు కార్యాలయం ఎదుట నేటి ఉదయం ఎనిమిది గంటలనుండి నెల్లూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. అబ్దుల్‌ఖాదర్ నాయకత్వాన శ్రీయుతులు ఎల్. దశరథరామయ్య, జి. వి. జ్ఞానసుందరం, ఎం. కోటయ్య, డి. సుధాసెన్, కె. పెంచలయ్య, కె. ఎస్. ప్రభాకరరావు, డి. చిన్నయ్య, ఎ. శ్యామూల్, డి. మురళి, ఎం. సుబ్రహ్మణ్యం, ఎస్. పిచ్చయ్య, ఎస్. భాషా, మరియు డి. కోటేశ్వరమ్మగారలు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

జిల్లా పరిషత్ కార్యాలయంవద్ద శ్రీ కె. తిరుపతి నాయకత్వాన ఒకజట్టు, జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంవద్ద శ్రీ పాముల కృష్ణమూర్తి నాయకత్వాన ఒకజట్టు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

మొత్తం 45 మంది ఉపాధ్యాయులు సాగిస్తున్న యీ నిరాహారదీక్ష కార్యక్రమానికి శ్రీ ఎం. సుందర రాజారావు ప్రారంభోత్సవం చరిపారు. (స్వ. వి.)

—:o:—

పారిస్ చర్చల ప్రతిష్టంభన

హనోయ్‌దే బాధ్యత అని సైగాన్ విమర్శ

పారిస్, జనవరి6:వియత్నాంశాంతిచర్చలలో ప్రస్తుత ప్రతిష్టంభనకు బాధ్యతపూర్తిగా ఉత్తర వియత్నాందేనని సైగాన్ ప్రతినిధి వర్గం నిన్న ఆరోపించింది.

కమ్యూనిస్టు వర్గం కల్పిస్తున్న అడ్డంకులు ప్రస్తుత ప్రతిష్టంభనకు కారణమని, హనోయ్ దీనికి పూర్తిగా బాధ్యత వహించవలసి ఉంటుందని ఈ ప్రతినిధివర్గం ఒక ప్రకటనలో తెలిపింది

అమెరికా ప్రతినిధి వర్గం ఉపనాయకుడు సైరస్‌వాన్స్ గురువారంనాడు సమర్పించిన ప్రతిపాదనలో సమాలోచనల్ని ఎలా ఉండాలన్న విషయమై ఉభయవర్గాలను ఒక రాజీమార్గం ప్రతిపాదించారని ఈ ప్రకటన తెలిపింది.

ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం సూచించిన ప్రతిపాదనలను దక్షిణ వియత్నాంపూర్తిగా తిరస్కరించింది.

—:o:—

ఎన్నికల్లో రాంఫుల్ రాజా కుటుంబ సభ్యుల పోటీ

న్యూఢిల్లీ, జనవరి 6 . మాజీ సంస్థానాధిపతి రాంఫుల్ రాజాకుటుంబ సభ్యులు యిప్పుడు మధ్యంతర ఎన్నికలలో పోటీ చేస్తున్నారు.

రాంఫుల్ రాజా కామాక్షి నారాయణసింగ్ పోరు శాసన సభకు బత్రా, నుండి వియోగక వర్గాలనుండి పోటీచేయడానికి నిర్ణయించారు. తాము సాధించిన జనతా పార్టీ తరపున ఆయన పోటీ చేస్తారు.

ఆయన సోదరుడు, ఆయన కుమారుడు, ఆయన తల్లికూడా మధ్యంతర ఎన్నికలలో పోటీ చేస్తున్నారు (యు.ఎన్.ఐ.)

—:o:—

లాహోర్‌లో డాక్టర్ల ప్రదర్శన

రావల్పిండి, జనవరి 6: నిన్న లాహోర్‌లో రావల్పిండి ప్రభుత్వ ఆసుపత్రులకు చెందిన సుందరాల డాక్టర్లు తమ వేతనాలు పెంచాలని, హోదా పెంచాలని, స్వయం పాలితమైన ఆరోగ్య శాఖను నిర్వహించాలని వినాదాలు చేస్తూ ఊరేగింపులు జరిపారు.

పీపుల్స్ పార్టీ అనుకూల విద్యార్థులు కూడా ప్రభుత్వ వ్యతిరేక వినాదాలు చేశారు.

పీపుల్స్ పార్టీ అధ్యక్షుడైన జుల్ఫికర్ అలీ భుట్టో గత నవంబర్ 13వ తేదీ నుండి నిర్బంధంలో ఉన్నారు.

కరాచీ, పెషావర్‌లలో కూడా డాక్టర్లు ఇలాంటి ప్రదర్శనలనే జరిపారు.

పెషావర్ నుండి కార్మిక సంఘం నిన్న ఒక ప్రకటన చేస్తూ తమ కోర్కెలను పరిష్కరించి నెలాఖరుకి ప్రభుత్వం ఆమోదించకపోతే మార్చి ఒకటవ తేదీన నిరసన ప్రదర్శన జరుపుతామని హెచ్చరించింది.

—:o:—

ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులతో పోటీ చేస్తున్న అభ్యర్థి

కలకత్తా, జనవరి 6: పశ్చిమ బెంగాల్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలలో బెంగాలీ దళ్‌కు చెందిన శ్రీ సుధాంశుదాస్ అనే అభ్యర్థి ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులతోనూ పోటీ చేస్తున్నారు.

ఆయన శ్రీ పి.సి.సేన్, శ్రీ అజయ్‌ముఖర్జీలతో ఆరంభాగ్ నియోజకవర్గంలోనూ, డా. పి. సి. ఘోష్‌తో బాల్‌గ్రామ్ నియోజకవర్గంలోనూ, శ్రీ జ్యోతిబాసుతో జరన్‌గోర్ నియోజకవర్గంలోనూ పోటీ చేస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నామినేషన్ వేసిన రెండవ నియోజకవర్గం తమ్లుక్‌లో కూడా ఆయనతో శ్రీ జట్టి పోటీ చేస్తున్నారు. (యు.ఎన్.ఐ.)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు. ఉ. 7_00; మ. 1_50, రా. 7_00 ఆంగ్లంలో వార్తలు. ఉ 6_40 8_15 మ. 1.30, రా 6_00 రా 9_00

బుధవారం జనవరి 8

హైదరాబాద్ -ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.40 భక్తి రంజని 7.15 వయొలిన్ 7.45 సంకీర్తనం 7.55 సూక్తి ముక్తావళి 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవము

మ. 12.30 కార్మికుల కార్యక్రమం1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 'వైకుంఠ యాత్ర' నాటిక 8.00 త్యాగరాజ ఆరాధ నోత్సవము 8.45 లాత పత్ర గ్రంథ చిత్రరువుల 9.15 నడుస్తున్న చరిత్ర 9.30 త్యాగరాజ ఆరాధ నోత్సవము 10.35 జన గణ మన.

హైదరాబాద్ - బి

కడప: 333.3 మీ
విశాఖపట్నం: 322.6 మీ

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

283 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 బడేగులాం అలీఖాన్

మ. 2.00 చిత్రపట్‌సే 2.20 సుగం సంగీత్ 2.30 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగం సంగీత్

రా. 8.00 కన్నడ కార్యక్రమం 8.30 పాటక్ సంగీత్ 9.00 చిత్రపట్‌సే 10.00 ఇంగ్లిష్ న్యూస్‌బాస్ 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి ముక్తావళి 6.50 పాటలు పనులు 7.15 హైదరాబాద్ వరె 8.30 త్యాగరాజ ఆరాధనోత్సవము

మ 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ

సా. 5.30 జాన్ హిగ్గిన్స్ భాగవతార్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 వాద్య బృందం 6.30 మధువన్ 6.45 వెలుగుబాట 7.15 పంటసీమలు 7.45 'వృత్తి ధర్మము' 8.15 కల్పిత 9.15 లయనిన్యాసం 9.30 త్యాగరాజ ఆరాధనోత్సవము 10.35 జనగణ మన.

మద్రాసు-ఎ

416.7 మీ

ఉ. 6.00వందేమాతరం 6.4 భక్తి 7.30 త్యాగరాజ కృతి వాద్య సంగీతం 8.30 త్యాగరాజ నోత్సవము

మ. 1.0 స్త్రీలకు 1.30 1.40 వాదగోష్ఠి

సా. 4.00 త్యాగరాజ ఆరాధనోత్సవము 8.00 చిత్రగానం 8.30 పల్లెపాట 8.45 త్యాగరాజ ఆరాధనోత్సవము 12.00 జనగణ మన.

భారత్‌సహా పెక్కు దేశాలలో గాలిబ్ శతజయంతి

ఫిబ్రవరిలో నిర్వహణ: ఢిల్లీలో స్మారక చిహ్నం నెలకొల్పడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 6: వచ్చేఫిబ్రవరిలో భారత్‌తోపాటు గాలిబ్‌శతజయంత్యుత్సవాలను ఎరపాలని సోవియట్‌యూనియన్, అమెరికా, బ్రిటన్, ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్‌లు నిశ్చయించాయి.

గాలిబ్ శతజయంతి సముచిత రీతిలో నిర్వహించవలసిందిగా ప్రపంచ విజ్ఞాన సంస్థ సమితి సభ్యదేశాలకు ఒక తీర్మాన రూపంలో విజ్ఞప్తి చేసింది.

భారత్‌లో ఈ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగనున్నాయి. కాగా రష్యా, ఇరాన్‌లు గాలిబ్ గీతాలను ప్రత్యేక పుస్తకాలుగా ప్రచురించడానికి నిశ్చయించినవని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్ తెలియజేశారు.

భారత్‌లో గాలిబ్ శతజయంత్యుత్సవ సంఘానికి వారు ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

రష్యాలోని తాష్కెంట్ నగరంలో వచ్చే మేనెలలో గాలిబ్ శత జయంత్యుత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.

గాలిబ్ ఢిల్లీలో నివసించిన కాలంలోనే సమాధిస్థానం పొందనిలిగారు. అందుచేత ఢిల్లీలో ఆయనకు సముచిత స్మారక చిహ్నం నెలకొల్పడానికి శతజయంత్యుత్సవసంఘంవారికి భారత ప్రభుత్వం 20 లక్షల రూపాయల విరాళం యిస్తున్నదని కేంద్రమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేశారు. ప్రభుత్వమేగాక పెక్కు సంస్థలు, సంఘసేవకులు విరాళాలు ప్రకటించారు.

విరాళాల వసూలు కోసం ఢిల్లీ అశోక్ హోటల్లో ఈ నెల 18వ తేదీన ఫన్నిడ్రస్ విందుకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

తమిళనాడ్, మైసూరులలో సహా పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు గాలిబ్ శత జయంత్యుత్సవాల నిర్వహణకుగాను 10 వేల రూపాయల చొప్పున విరాళమిచ్చాయి.

కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ తరపున గాలిబ్ శతజయంత్యుత్సవ ప్రత్యేక తపాలబిళ్ళను ఫిబ్రవరి 17వ తేదీన ఉపప్రధాని శ్రీ మొరార్జిదేశాయ్ విడుదల చేస్తారు.

రేడియో, టెలివిజన్, ఫిల్మ్‌లద్వారా శతజయంతి కార్యక్రమాల నిర్వహణకు రేడియో, సమాచారశాఖవారు విస్తృతమైన కార్యక్రమం రూపొందించారు.

గాలిబ్‌పై ప్రత్యేక వ్యాసాలను ప్రపంచ భాషలలో ప్రభుత్వం ప్రచురించడానికి నిర్ణయించింది.

ఢిల్లీలో జరిగే ఉత్సవాలు రాష్ట్రపతి ఫిబ్రవరి 16న ప్రారంభోత్సవం చేస్తారు.

ముషాయిరా, గోష్ఠి, ఫోటోగ్రాఫుల ప్రదర్శన ఏర్పాటు చేయబడతాయి.

గోష్ఠికి భారత్‌తోపాటు రష్యా, అమెరికా, ఇరాన్, బ్రిటన్, ఆఫ్ఘనిస్థాన్ ప్రతినిధులు కూడా హాజరవుతారు. ఈ గోష్ఠికి భారతీయ భాషా వేత్తలలో ప్రముఖులైన శ్రీయుతులు సునీల్‌కుమార్‌చటర్జీ, నిహార్ రంజన్‌రే, శంకర్‌కురుప్, ఉమాశంకర్ జోషి,ముల్కరాజ్‌ఆనంద్, హజారిప్రసాద్‌ద్వివేదులను ఆహ్వానించాలని జయంత్యుత్సవ సంఘం నిర్ణయించింది.

—:o:—

బెంగాల్లో పోలీసు కాల్పులసంఘటనలు

అధికార ప్రతినిధి వివరణ

కలకత్తా, జనవరి 6: 1965 జనవరి నుంచి గత అక్టోబర్ వరకు పశ్చిమ బెంగాల్‌లో 315 సార్లు పోలీసు కాల్పులు జరిగినవని ఇవి రాష్ట్రపతి పాలన సమయంలో జరిగినవి క

30 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి

ఈ ఏడాది ఉత్పత్తిపై అధికారుల అంచనా

న్యూఢిల్లీ, జనవరి 6.

1968-69 లో దేశంలో సుమారు 30 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కాగలదని, గత ఏడాది 22.5 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయిందని అధికారుల తాజా అంచనాలు తెలుపుతున్నవి

1967 ఆగస్టులో ప్రారంభించిన చక్కెర పాక్షిక కంట్రోలు విధానం ఈ పెరుగుదలకు కారణమని చెప్పబడుతున్నది.

దుర్భిక్షం, చెరకు భూములలో ఆహార పంటల పెంపకం కారణంగా చక్కెర ఉత్పత్తి 35 లక్షల టన్నులు (1965–66) నుంచి 21.5 లక్షల టన్నులు (1966–67)కు తగ్గిపోయింది.

1967–68 సంవత్సరానికిగాను ఆమోదించబడిన చక్కెర విధానం క్రింద ఉత్పత్తి అయిన చక్కెరలో 60 శాతం కంట్రోలు పంపిణీకోసం ప్రభుత్వం సేకరించింది. మిగతా 40 శాతం ఫ్యాక్టరీలు స్వేచ్ఛగా అమ్ముకోవడానికి వదలివేయబడింది.

చెరకు కనీసపు ధర క్వింటాల్‌కు 5.68 రూపాయలనుంచి 7.37 రూపాయలకు పెంచబడింది. కాని స్వేచ్ఛా అమ్మకం కోటాపరన ఫ్యాక్టరీలో క్వింటాల్‌కు 9 నుంచి 17 రూపాయలవరకు చెల్లించగలిగాయి. ఫలితంగా చక్కెర ఉత్పత్తి గత ఏడాది 22.5 లక్షల టన్నులకు పెరిగింది. (యు. ఎన్. ఐ.)

—:o:—

సర్వీసు కమిషన్‌కు శ్రీ సుబ్బారావు సేవ

వీడ్కోలు సభలో వక్తల అభినందన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ పదవినుంచి శ్రీ కె. సుబ్బారావు రిటైర్ అయి, శ్రీ పాచ్. రామలింగారెడ్డి 2–1–1969 నుంచి ఈ పదవిలోకి వచ్చిన సందర్భంగా పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యులు, సిబ్బంది ఇక్కడ విందు చేశారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన సమావేశానికి సర్వీసు కమిషన్ కార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్బారావు సర్వీసు కమిషన్ చైర్మన్‌గా తన చేసిన కాలంలో సముచితమైన విధానాలు రూపొంది అమలు జరిగేందుకు అమోఘమైన కృషి చేశారని శ్రీ సత్యనారాయణ అభినందించారు.

శ్రీ సుబ్బారావు చొరవ ఫలితంగానే ఆఫీసు మాన్యుయల్ సంకలనం, డి. ఒ. ఎమ్. లోని సిబ్బందికి శిక్షణ, కార్యాలయంలో వార్షిక తనిఖీల నిర్వహణ, గ్రంథాలయం, స్టోర్సు, రికార్డుల నిర్వహణలో పునర్వ్యవస్థీకరణ మొదలైన కార్యక్రమాలు అమలు జరిగాయని వీరి పరిశ్రమ, నిజాయితీ, ప్రయోజనాత్మక దృష్టి ప్రభుత్వోద్యోగులందరికీ ఆదర్శప్రాయమైనదని ఆయన అన్నారు.

శ్రీ సుబ్బారావుకు పరిపాలనా రంగంలో గత 40 సంవత్సరాలుగాగల అనుభవాన్ని ప్రభుత్వం సముచితమైన రీతిలో వినియోగించుకోగలదని తాము ఆశిస్తున్నామన్నారు. నూతన చైర్మన్ శ్రీ రామలింగారెడ్డికి ఆయన స్వాగతం చెప్పారు.

కొత్త చైర్మన్ శ్రీ రామలింగారెడ్డి, శ్రీ సుబ్బారావు పరిపాలనా రంగానికి చేసిన కృషిని ప్రస్తుతించారు.

శ్రీ సుబ్బారావు ప్రసంగిస్తూ పరిపాలనలో జాప్యం పద్ధతులను తగ్గించాలని, రెడ్‌టేప్ విధానం కూడా తగ్గించాలని సూచించారు. నిబంధనలవేవి లక్ష్యానికి సాధనాలు మాత్రమేనని, లక్ష్యం ఏమిటంటే మంచి పరిపాలన నెలకొనడమని, మంచి పరిపాలనకు, నిబంధనలు అడ్డువస్తే వాటిని మార్పు చేయవచ్చునని చెప్పారు.

సిబ్బంది ప్రేమాభిమానాలకు చిహ్నంగా స్టాఫ్‌రిక్రియేషన్ క్లబ్ తరపున శ్రీ రామలింగారెడ్డి శ్రీ సుబ్బారావుకు అందమైన విర్మల్ పెయింటింగ్ బహూకరించారు.

క్లబ్ నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు పంచిపెట్టారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడినాయి

వైనాడ్ ప్రాంతంలో నక్సలైట్ల సంచారం

కాలికట్, జనవరి 6 : దక్షిణ వైనాడ్ కొండల దిగువన వున్న తామరసేరి గ్రామం పరిసరాలలో నక్సలైట్ల సంచారం కనిపిస్తున్నందున, ఆ గ్రామంలో గట్టి పోలీసు పటాలాన్ని ఒక దానిని ఏర్పాటు చేశారు.

మొన్న రాత్రి కొండరిని ఎస్టేట్ వద్ద ఒక ఎస్టేట్ కార్మికుడు, మరికొందరు కలుసుకుని ఆపు చేశారనీ, ఆ తరువాత వారు ఆడవులలోనికి పారిపోయారనీ తెలుస్తోంది.

పోలీసు బృందం అడవులను గాలించింది. కానీ ఈ ఉదయం వరకు ఎవరూ కనిపించ లేదు.

ప్రతాపరెడ్డి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : విద్యాశాఖ డైరెక్టరు శ్రీ బి. ప్రతాపరెడ్డి, అధికార రీత్యా, ప్రభుత్వ పరీక్షల కమీషనర్‌గా నియమితులైనారు.

రిపబ్లిక్ దినోత్సవ సైనిక విన్యాసాలకు సన్నాహాలు

న్యూఢిల్లీ, జనవరి 6 : ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాలలో 10 వేల మందికైగా పురుషులు, స్త్రీలు, బాలలు పాల్గొంటారు. ఈ విన్యాసాలకు, సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

పదాతి, నౌకా, వైమానిక దళ విభాగాలు రాజధాని చేరుకున్నవి. ఎన్.సి.సి. దళాలు రావటం ఆరంభం అయింది.

ఏరుగాక సరిహద్దు భద్రతా దళాల సిబ్బంది, పోలీసు, మాజీ సైనికులు, పాఠశాలల విద్యార్థులు, జానపద నృత్య కళాకారులు గాయకులుకూడా పాల్గొంటున్నారు.

ఈ సంవత్సరం కవాతులలో రక్షణ కార్యాలయాల సిబ్బందికూడా పాల్గొంటారు. వారు కిందటి సంవత్సరం కవాతులో పాల్గొన లేదు.

మామూలుగా ఇవివరకు జరుగుతున్నట్టుగానే, వివిధ రాష్ట్రాలు సాధించిన అభివృద్ధిని ప్రదర్శించే ఫలకాలుకూడా ప్రదర్శించటం జరుగుతుంది.

వివిధ ప్రాంతాలనుంచి జానపద నృత్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఏర్పాటవుతాయి.

ఢిల్లీ ప్రాంతం జి.ఒ.సి. (జనరల్ ఆఫీసర్ కమాండింగ్), మేజర్—జనరల్ ఎస్.కె. కోర్హా సైనిక విన్యాసాలకు ఆధ్వర్యం వహిస్తారు.

భారత వైమానిక దళం విమానాల విన్యాసంతో కవాతు పూర్తి అవుతుంది.

ముగింపు విన్యాసం విజయ చౌక్‌లో జనవరి 28, 29 తేదీలలో జరుగుతుంది.

—:o:—

రక్షణ నిధికి విరాళాలు

న్యూఢిల్లీ, జనవరి 6 : జాతీయ రక్షణ నిధికి డిశంబరు 31 వరకు లభించిన విరాళాల మొత్తం 80.92 కోట్ల రూపాయలు. బంగారం ఆభరణాలు 24.74 లక్షల గ్రాములు, వెండి వస్తువులు 15.66 లక్షల గ్రాములు లభించినవి.

ప్రధానిపై రాళ్ళు రువ్విన వ్యక్తులు

'67 నాటి సంఘటనపై మాజిస్ట్రేటు తీర్పువాయిదా

భువనేశ్వర్, జనవరి 6 : 1967 ఫిబ్రవరి 8వ తేదీ నాడు ప్రధాన మంత్రిని గాయపరచిన నేరంపై అరెస్టు కాబడిన 6 గురు వ్యక్తులపై విచారణ జరిపిన మాజిస్ట్రేటు తన తీర్పును జనవరి 17 దాకా వాయిదావేశారు.

మొన్నటివిచారణకు 4గురు స్వయంగా వచ్చి హాజరైనారు.

ఇద్దరు తమ లాయర్‌లను పంపించారు.

ఇన్‌స్పెక్టర్ మిశ్రా నేరస్థులు విసిరిన రాయి ప్రధానికి ప్రాణాలు పోయేంతప్రమాదాన్ని కూడా కలిగించి ఉండేది అని, డాక్టర్ చెప్పినట్లు చెప్పారు. వెంటనే వైద్య సహాయం అందక పోయినట్లయితే ప్రధానికి గాయం ప్రమాదకరమైనదే అయ్యేదని కూడా ఆయన వాదించారు. కాని నిందితుల తరపున లాయర్ యీ కోర్టు ఎదుట ఉన్న రాయి ముద్దాయిలు విసిరినట్లు రుజువు చేయలేదని, అసలదే రాయి ప్రధానికి తగిలిందీ అన్నది కూడా ఋజువు కావాలని, అంతేగాక ఆ నాడు ప్రధానిపై రాళ్లు రువ్వబడలేదని బిజు పట్నాయక్ ఉపన్యాసం ప్రారంభించగానే రాళ్లు రువ్వబడ్డాయని కూడా ఆయన వాదించారు.

మాస్కో విమానాశ్రయంలో

రష్యా నాయకులతో ఇందిరా గాంధి చర్చ

మాస్కో, జనవరి 6 : భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, లండన్‌లో జరుగుతున్న కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనేందుకు వెడుతూ నిన్న యిక్కడ కొద్దిసేపు ఆగారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

విమానాశ్రయంలో శ్రీమతి గాంధికి సోవియెట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కిరిల్ మజరోవ్, ఉపప్రధాని శ్రీ నికొలాయ్ బైబకోవ్ స్వాగతం చెప్పారు.

మాస్కో విమానాశ్రయంలో సోవియెట్ ప్రథమ ఉప ప్రధాని శ్రీ మజరోవ్‌తో మధ్య ఆసియా పరిస్థితిని గురించి, ఇతర విషయాలు గురించి శ్రీమతి గాంధి చర్చించారు. ఇక్కడ ప్రధాని విందు సమయంలో 45 నిమిషాల సేపు ఈ చర్చలు సాగించారు.

అనంతరం శ్రీమతి గాంధి పత్రికల వారితో మాట్లాడుతూ, చర్చల వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు. అయితే భారత, పాకిస్తాన్ సంబంధాలను గురించి చర్చించ లేదని చెప్పారు.

ఈ చర్చలలో పాల్గొన్న ఇతర సోవియెట్ అధికారులలో ఉప ప్రధాని, ప్రణాళికాసంఘం అధ్యక్షుడు అయిన నికొలాయ్ బైబకోవ్, విదేశ ఆర్థిక సంబంధాల సంఘం అధ్యక్షుడు సెయ్యోన్‌స్కాచ్‌కోవ్ ప్రభృతులు ఉన్నారు. దీనినిబట్టి చర్చలలో ఆర్థిక విషయాలపై ప్రధానంగా చర్చ జరిగినట్లు వూహిస్తున్నారు.

శ్రీమతి గాంధి మాస్కో విమానాశ్రయంలో ఆగినప్పుడు సాధారణంగా సోవియెట్ ప్రధాని కోసిగిన్ స్వాగతం ఇస్తూ ఉండేవారు, కాని నిన్న ఆయన మాస్కోలో లేరని సోవియట్ వర్గాలవారు చెప్పారు.

—:o:—

భారత్‌కు 12.5 కోట్ల ఫ్రాంకుల ఫ్రెంచి ఋణం

న్యూఢిల్లీ, జనవరి 6 : ఫ్రాన్స్‌నుంచి వస్తువుల కొనుగోలుకు, సాంకేతిక నిపుణుల సహాయాన్ని పొందడానికి 12.5 కోట్ల ఫ్రాంకుల సహాయం చేయడానికి ఫ్రాన్స్ అంగీకరించింది. దీనికి సంబంధించిన ఒప్పందంపై మొన్న పారిస్‌లో సంతకాలు జరిగాయి.

దీనిలో ప్రభుత్వం రు. 6.25 కోట్ల ఫ్రాంకులను, మూడున్నర శాతం వడ్డీపై వస్తోంది. ఈ ఋణాన్ని మొదట అయిదేళ్లు చెల్లించనక్కరలేదు. ఆ తరువాత ఇరవై ఏళ్లలో చెల్లించాలి. బ్యాంకులు 6.25 కోట్ల ఫ్రాంకులను ఋణాలు ఇస్తాయి. దీనిని పదేళ్లలో తీర్చాలి.

భారత ఋణదాతల బృందం సహాయంలో భాగంగా ఫ్రాన్స్ ఈ సహాయాన్ని చేస్తోంది.

భారతదేశ దౌత్య ప్రతినిధి శ్రీగుర్బచన్ సింగ్, ఫ్రెంచి ప్రభుత్వ ఆర్థికశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ డిగున్‌జాన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ప్రణాళికలో విద్యపై పెట్టుబడి తగ్గింపు

పరిశీలనకై కేంద్ర స్థాయీ సంఘం సమావేశం

హైదరాబాద్, జనవరి 6 : నాల్గవ ప్రణాళికలో విద్యారంగానికి మొదట నిర్ణయించిన మొత్తంలో ఇప్పుడు 50 శాతం వరకు కోత ఉండగల సూచనలు కానవచ్చినందున, ఈ రంగంలోని ప్రాధాన్యతలను పునః నిర్ణయించి విద్య ప్రణాళికను మళ్లీరచించడానికి కేంద్ర సలహా సంఘం నేడు ఇచ్చట సమావేశం జరుపుతున్నది.

నాల్గవ ప్రణాళికలో విద్యకు 1500 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని మొదటలో ఈ సలహా సంఘం నిర్ణయించింది. ఇప్పుడు కొత్తగా వేసిన ప్రణాళిక ప్రకారం విద్యకు 800 కోట్ల రూపాయల ఖర్చు ఉండగలదని తెలుస్తున్నది. దీనిలో కేంద్ర రంగానికి 250 కోట్లు, రాష్ట్రాలకు 550 కోట్లు ఉంటాయని తెలుస్తున్నది.

మొదటి మూడు ప్రణాళికలలో విద్యకు మొత్తం ఖర్చులో 7 శాతం కేటాయించగా, ఇప్పటి అంచనాల ప్రకారం 5.4 శాతం వరకు ఉండగలదని తెలుస్తున్నది. అందుచేత మొదటి మూడు ప్రణాళికలకంటే ఈ ప్రణాళికలో తక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలుస్తున్నది.

ప్రస్తుత పరిస్థితులలో వున్న నిధులు ఆధారంగా చేసుకొని విద్యారంగంలో ఎంత హెచ్చుగా పథకాలు అమలు చేయవచ్చునో నిర్ణయించడానికి కేంద్ర సలహామండలి సమావేశం జరుపుతున్నది.

కేంద్ర సలహామండలి తలపోస్తున్న కొన్ని చర్యలలో వార్షిక ప్రణాళికలలో విద్యకు హెచ్చు మొత్తాలు కేటాయించటం, ప్రణాళికేతర ఖర్చు తగ్గించటం, విద్యకు కావలసిన అదనపు నిధులను భూమి శిస్తు పెంపుదల ద్వారా సాధించటం మొదలైనవి ఉన్నాయి.

స్థాయీ సంఘం జరిపే రెండు రోజుల సమావేశానికి కేంద్ర విద్యామంత్రి శ్రీ త్రిగుణ సేన్ ప్రారంభోత్సవంచేస్తారు. (యు.ఎన్.ఐ.)

ప్రణాళిక అమలుకు వనరులు

శ్రీ నంబూద్రిపాద్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6 : దేశంలో ఏ రాష్ట్రంకూడా తన నాల్గవ ప్రణాళికను మొదట రూపొందించిన ముసాయిదా ప్రకారం బయటకు రాలేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ అన్నారు అన్ని రాష్ట్రాల ముసాయిదా ప్రకాళికలను తగ్గించుకోవలసి వస్తుందనికూడా చెప్పారు.

'స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియా' అధ్యాపకులు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో శ్రీ నంబూద్రిపాద్ నిన్న ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు. స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.పి. సేన్ కేంద్ర ముఖ్యమంత్రికి స్వాగతం చెప్పారు.

నాల్గవ ప్రణాళికపై అడిగిన ప్రశ్నలకు శ్రీ నంబూద్రిపాద్ సమాధానమిస్తూ మన ప్రణాళిక ఆదినుంచి వ్యవసాయం, పారిశ్రామికీకరణ, విదేశ వ్యవహారాలు మొదలైన రంగాలకు అనుగుణమైనదిగా రూపొందించబడ లేదని, కేంద్రప్రభుత్వం చేపట్టిన విధానం లోపభూయిష్టంగా ఉన్నదని చెప్పారు.

దేశంలో ప్రణాళికా వ్యవస్థ సంక్షోభదశకు చేరిందని అమలులో వైఫల్య కారణంగా ప్రణాళికా విధానం విఫలమైనట్లు తాను భావించడం లేదని కాని పెట్టుబడిదారి మార్గంలో ఉండటమే ప్రణాళికల వైఫల్యానికి కారణమని, అందుచేత సోషలిస్టు పంథాలో ప్రణాళికలు రూపొందిస్తే విజయవంతంగా అమలు కాగలవని ఆయన చెప్పారు.

ప్రస్తుతంలో కేంద్రప్రభుత్వం వనరులు పెంచగల స్థితిలో లేదని, ప్రణాళిక అమలు కోసం వనరులు పెంచుకోవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం సలహా ఇచ్చినదని, ఉదాహరణకు కేరళ 100 కోట్ల రూపాయిల మేరకు వనరులు సంపాదించుకోవాలని కేంద్రం సలహా

(మిగతా 8వ కాలంలో

లండన్ వద్ద విమాన ప్రమాదం

50 మంది మృతులలో ఎక్కువమంది భారతీయులే

లండన్, జనవరి 6 : లండన్ సమీపంలోని గాట్విక్ విమానాశ్రయం చేరుకొనబోతూ ఆఫ్‌గన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన 727 బోయింగ్ జెట్ విమానం నిన్న కూలిపోగా 50 మందికి పైగా మరణించారు. వీరిలో ఎక్కువమంది భారతీయులేనని తెలుస్తున్నది.

స్వదేశంలో క్రిస్మస్ పండుగ గడిపి ఈ భారతీయులు తిరిగి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. నిన్న తెల్లవారు ఝామున ఈ ప్రమాదం జరిగింది.

విమానాశ్రయానికి చేరుకొనబోతుండగా జెట్ విమానం కూలిపోయి మంటలలో కాలిపోయింది. విమానంలో 54 మంది ప్రయాణికులు, 9 మంది సిబ్బంది ఉన్నారు.

విమానం ఒక భవనంపై కూలిపోయింది. భవనంలో నివసిస్తున్నవారి జాడ తెలియదు. అయితే ఒక పాప జీవించి ఉన్నట్లు తెలుస్తున్నది.

విమాన ప్రమాదంలో 13 మందికి గాయాలు తగిలాయి. వీరిలో దాదాపు అందరి పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నది.

భారతదేశంలోని అమృత్‌సర్‌నుండి బయలుదేరిన ఈ విమానం లాహోరు, కాబూలు, బీరూట్, ఇస్తాంబుల్, ఫ్రాంక్‌ఫర్ట్‌ల మీదుగా లండన్‌కు వస్తున్నది. పొగమంచులో చిక్కుకునిపోయిన ఫలితంగా విమానం కూలిపోయింది.

పొగమంచు విపరీతంగా ఉన్నందున గాట్విక్ విమానాశ్రయాన్ని మూసివేశారు. విమానం పైలట్ ఇచ్చట విమానాన్ని దింపదల్చుకొన్నాడో లేదో స్పష్టంగా తెలియదు.

లండన్‌నుండి గాట్విక్ విమానాశ్రయం 45 కిలోమీటర్ల దూరంలో ఉంది.

విమానంలో ఉన్న వాళ్లంతా—ఒక్క అమెరికన్ యువతి తప్ప—అందరూ ఆసియా ఖండ వాసులేనని తెలుస్తున్నది.

బ్రిటిష్ రాణి సంతాపం

లండన్ సమీపంలో ఆఫ్‌గన్ విమానం కూలిపోవటంపై బ్రిటిష్ రాణి తమ సంతాపం తెలియజేస్తూ ఆఫ్‌గనిస్థాన్ రాజుకు ఒక సందేశం పంపారు.

విమాన ప్రమాదం వార్త విని తాము, తమ భర్త నిశ్చేష్టులమయ్యామని రాణి తమ సందేశంలో పేర్కొన్నారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీల విలీనం లేదు

శ్రీ దండేకర్ స్పష్టీకరణ

బొంబాయి, జనవరి 6: స్వతంత్ర, జనసంఘ్ పార్టీలు రెండూ పార్లమెంటులోగానీ, వెలుపలగాని విలీనం అయేప్రశ్న లేదని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. దండేకర్ మొన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ విషయంలో పరస్పర విరుద్ధమైన వార్తలు పత్రికలలో రావటంపలన, జనసంఘ్, స్వతంత్రపార్టీలు రెండూ ఇటీవల జరిపిన సంభాషణల లక్ష్యం గురించి ప్రజలు తప్పుగా అర్థం చేసుకోవటం జరిగిందనీ, చర్చలు ముఖ్యంగా బీహార్, ఉత్తరప్రదేశ్ మధ్యంతర ఎన్నికలలో ఎన్నికల సర్దుబాట్లు చేసుకొనటం గురించి జరిగాయనీ శ్రీ దండేకర్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

లోక్‌సభలోను, రాజ్యసభలోను కూడా యీ రెండు పార్టీలవారు ఒకే ప్రతిపక్ష వర్గంగా కూర్చొనటం సాధ్యం అయే పక్షంలో అందుకు ఏవిధమైన ఏర్పాటు చేయాలో ఒక పద్ధతి రూపొందించేందుకు కూడా యీ సంభాషణలు జరిగినట్లు ఆయన తెలియచేశారు. అంతేగాని, పార్లమెంటులోపలగాని, విడిగాగానీ రెండు పార్టీలు విలీనంఅయే ప్రశ్న లేదని స్పష్టం చేశారు.

మితిపూర్ ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 6 : గుజరాత్‌లోని మితాపూర్‌లో ఏర్పాటు చేయనున్న బ్రహ్మాండమైన ఎరువుల సంస్థకొరకు అమోనియాను దిగుమతి చేసుకొనాలని కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది.

అయితే ఈ కర్మాగారం స్థాపన బాధ్యతను తాతా సంస్థకు అప్పచెప్పవలెనా లేదా అనే అంశంపై ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయం చేయవలసి వున్నది.

ఈ అంశంపై కేంద్ర మంత్రి వర్గం మొన్న చర్చ జరిపి నిర్ణయం గైకొనే బాధ్యతను ప్రధానికి అప్పచెప్పింది.

ఈ ప్రాజెక్టు నిర్మాణం బాధ్యతను తాతా సంస్థలకు అప్పచెప్పినా, దీనిలో అధిక సంఖ్యక వాటాలను ప్రభుత్వం గైకొనాలన్న భావం కూడా ఒకవర్గంవారు వెలిబుచ్చుతున్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రధాన మంత్రి జనవరి 12 లోగా ప్రకటించగలరని తెలుస్తున్నది. అంటే ఇరాన్ రాజు భారత్‌నుంచి బయలుదేరి వెళ్లేలోగా ఈ నిర్ణయం జరుగుతుంది.

భారత దేశంలో అమోనియా ఆధారంగా నిర్మితమయ్యే తొలి ఎరువుల కర్మాగారం ఇదే. దీనిని 8 దశలలో నిర్మించగలరు. దీనికి 160 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. నిర్మాణం పూర్తి అయిన తరువాత సంవత్సరానికి 4 లక్షల టన్నుల ఎరువులు ఇక్కడ వుత్పత్తి కాగలవు.

మొదట్లో ఆరు సంవత్సరాలవరకు అమోనియాను ఇరాన్‌నుండి దిగుమతి చేసుకొనాలని సంకల్పించారు.

డి. పి. మిశ్రాచే నిరశన దీక్ష విరమణ

రత్లాం, జనవరి 6 : మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ డి.పి. మిశ్రా మొన్న సాయంత్రం అజాద్‌చౌక్‌లో ప్రారంభించిన నిరవధిక నిరాహారదీక్ష, బైటాయింపు సత్యాగ్రహాలను నిన్న విరమించారు.

పోలీసు రక్షణలో బహిరంగ సభ జరిగిన అనంతరం, ఆయన, ఆయనతోపాటు రాత్రి అంతా గడిపిన 30 మంది కాంగ్రెసు వారులు ఆ చోటు విడిచిపోయారు. శ్రీ మిశ్రా ఆ తర్వాత మాండ్‌సార్ వెళ్లారు.

ఇదిలా ఉండగా పట్టణంలోని ఉద్రిక్తత కారణంగా అధికారులు 144వ సెక్షన్ జారీ చేశారు.

కామన్వెల్త్ సభలో కాశ్మీర్ ప్రస్తావన

పాక్ విదేశాంగ మంత్రి అర్షద్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 6 : కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశంలో కాశ్మీర్ సమస్యను తాము ప్రస్తావించనున్నట్లు పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ అర్షద్ హుస్సేన్ కరాచీలో నిన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసింది.

శ్రీ హుస్సేన్ నిన్న కామన్వెల్త్ ప్రధాన దేశాలకు చెప్పుకోతగిన ఆసక్తి ఉన్నదన్నారు. సులభతరం పాల్గొనడానికి కరాచీనుంచిలండన్‌కు బయలుదేరి వెడుతూ సమితి తీర్మానాల ప్రతిపాదికగాను, రాష్ట్ర ప్రజల అభిమత ప్రకారం ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరాన్ని గురించి ఈ సమావేశంలో తమ దేశం నొక్కి చెప్పగలదన్నారు.

ఫరక్కా బరాజ సమస్యపై ఢిల్లీలో కార్యదర్శుల స్థాయిలో ఒరిగిన చర్చలను కూడా ఈ సమావేశానికి తెలియజేయగలమన్నారు. ఈ బరాజ సమస్యపై కొన్ని కామన్వెల్త్ దేశాలు తాము వ్యతిరేకించినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొనే పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి శ్రీ అర్షద్ హుస్సేన్ నాయకత్వం వహిస్తున్నారు.

డి. ఎం. కె. భూస్వామిపై అతివాదుల దాడి

తంజావూరు : నాగపట్టణం సమీపంలోని సిక్కిల్ వద్ద డి.ఎం.కె. పార్టీకి చెందిన ఒక భూస్వామిపై అతివాదులు దాడి చేశారు. ఇందువల్ల భూస్వామి నుదురుపై గాయం పడింది. ఆయనను ఆసుపత్రిలో చేర్చారు.

(5 వ కాలం తరువాయి)

ఇచ్చినదని కేంద్రం నుంచి సహాయం రూపములో లభించే డబ్బు, రాష్ట్రంలో సమకూర్చుకొనే డబ్బు, రాష్ట్రం బకాయిలు చెల్లించడానికే సరిపోతుందని ఇలాంటి పరిస్థితిలో, వివిధ ప్రణాళికా పథకాల అమలుకు రాష్ట్రానికి డబ్బు మిగలదని శ్రీ నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

భారత్ స్వీయ వనరులు అభివృద్ధి చేసుకోవాలంటే విదేశాలనుంచి పెట్టుబడులదిగుమతిని పూర్తిగా నిలిపి వేయాలని ఆయన సూచించారు.

పెట్టుబడులకు తాను వ్యతిరేకం కాదని, కాని ప్రణాళిక యావత్తు విదేశీ పెట్టుబడులపై ఆధారపడడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని అన్నారు.



నాగర్‌కోయిల్‌లో డి. ఎం. కె. మంత్రి తిష్ట

సుబ్రహ్మణ్యంవిమర్శ: నిష్కారణంగా కాంగ్రెస్ వాదుల అరెస్టు జరుగుతున్నట్లు ప్రకటన

నాగర్‌కోయిల్, జనవరి 6 : డి.ఎం.కె. కార్యకర్త అని చెప్పబడుతున్న ఒక వ్యక్తి మృతి ఫలితంగా నాగర్‌కోయిల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఉద్రిక్తత పతాకస్థాయికి చేరింది. డి.ఎం.కె. పార్టీవారు, కాంగ్రెసువారు పరస్పరం నిందాలోపణలు చేసుకుంటున్నారు.

తమిళనాడు కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న విలేఖరులతో ప్రసంగిస్తూ, నాగర్‌కోయిల్ నియోజకవర్గంలో డి.ఎం.కె. మంత్రి తిష్టవేయటాన్ని విమర్శించారు. ఎటువంటి కారణం లేకుండానే పోలీసులు కాంగ్రెసువారిని నిర్బంధంలోకి తీసుకుని ఎక్కడికో కొనిపోతున్నారని ఆరోపించారు. ఈ విధంగా గొనిపోబడిన 45 మందిలోను న్యాయస్థానాలలో కేసులు పెట్టినందున 20 మంది జాడ బయటపడినట్లు ఆయన అన్నారు.

ఏ కారణాలవలన అరెస్టు చేస్తున్నారో కూడ కాంగ్రెసు వారికి పోలీసులు చెప్పటం లేదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఎస్. పి. సెలవుపై వెళ్ళడం ఆశ్చర్యకరం

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ దయాశంకర్ సెలవుపై వెళ్లటం గురించి ఆయన ప్రస్తావించి, ఎన్నికల కోలాహలం ఇంత ఉధృతంగా ఉండగా బాధ్యత కలిగిన ఒక అధికారి ఇలా సెలవుపై వెళ్లటం ఆశ్చర్యంగా ఉన్నదని అన్నారు.

అధికార పక్షమైన డి.ఎం.కె. కు అనుకూలంగా ఉండే విధంగా వివిధ అధికారులను బదిలీచేస్తున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఎన్నికల నిర్వహణపై నోటీసు జారీ చేసిన తరువాత అధికారులను బదిలీ చేయకపోవటం ఇంతవరకు సాంప్రదాయంగా ఉన్నదని ఆయన అన్నారు.

కాంగ్రెసు మంత్రుల ఎద్దలిలోనే తాము కూడా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నట్లు మంత్రి శ్రీ కరుణానిధి చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించి, కాంగ్రెసు మంత్రులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాట వాస్తవమేనని, అయితే ఏ ఎన్నికలోను కాంగ్రెసు మంత్రులు ప్రచార యంత్రాంగానికి సారథ్యం వహించలేదు అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈమె కోసము మాత్రమే మేమున్నాము

రాధమ్మ అలాగే అనుకొంటారు. మేము కోరుకొనేదీ అదే. ఆమెకు సాయపడుటకు మేము కాయకులా వ్రయత్నించేము,ఆమె పెళ్లి చేసుకొందుకు ఉద్యోగమునకు రాజీనామా యిచ్చినపుడు, ప్రావిడెంట్ ఫండును మా ఫిక్సెడ్ డెపాజిట్ స్కీములో చేయమని సలహాయిచ్చేము. తరువాత, ఆమె ఒక పద్దు మెషీన్ కొనుక్కుందామనుకొంటే, మా రెకరింగ్ డెపాజిట్ స్కీమును గురించి చెప్పేము. దానిలో ఆమె సుందరమైన చెంపరి వాయిదాలలో డబ్బు వినియోగించుకొని ఒక్కగారడ్డు మెషీను కొనుక్కుంది.

పరే, అవిడ మగవాడ్రా యింటి దగ్గర దాచుకొందుడు భయపడుతూంటే, మా దగ్గర ఒక సేవ్ డెపాజిట్ లాకరును ఆర్డెరు తీసుకొన్నాము.

ఇంక యిప్పుడు, రాధమ్మకు ఏ సమస్య ఉన్నా, మా స

గంటల పంచాంగం

శ్రీకీలకనామ సం. పుష్య బ. చవితి

1969 సం. జనవరి 7 మంగళవారం సూర్య : చవితి : పూర్వా. ఆశ్లేష ఉ 7.27, వర్జ్యం: రా. 8.20 మొదలు 10.3 వరకు.

1969 సం. జనవరి 8 : బుధవారం బుధ : చవితి : ఉ. 6.59, మఘ : వ. 9.12 వర్జ్యం : సా. 5.38 మొదలు 7.19 వరకు.

ఆంధ్రపత్రిక

బరులేయని యొసరించిన
సరవరయప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీకీలకనామ సం. పుష్య బ. చవితి
మంగళవారం

కామన్‌వెల్త్ సమావేశం

—:o:—

కామన్‌వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం జరుగుతున్నది. ఇటువంటి సమావేశం జరిగి చాలాకాలం అయింది. అయితే ఈ లోపల కామన్‌వెల్త్ దేశాలలోను, ప్రపంచంలోను గూడా అనేకమైన మార్పులు వచ్చాయి. కొత్త దేశాలు స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొని కామన్‌వెల్త్‌లో ఉండటానికి నిశ్చయించుకున్నాయి ఇప్పుడు కామన్‌వెల్త్ లక్షణం పూర్తిగా మారిపోయింది. ఇందులో ఇప్పుడు ఆసియా, ఆఫ్రికా దేశాలేగాక, దక్షిణ అమెరికాలోని ఒకటి, అర దేశానికి కూడా ఈ కామన్‌వెల్త్‌లో సభ్యత్వముంది. బ్రిటన్‌యొక్క ఏలుబడిలో వలసలుగా ఉంటూ వచ్చిన దేశాలు, ప్రాంతాలు స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకొన్న అనంతరం ఆ కామన్‌వెల్త్‌లో భాగస్వాములై ఉండటానికి నిశ్చయించుకొంటున్నాయంటే, అవి సోషలిస్టు కామన్‌వెల్త్ వంటివి కాదని, ఈ కామన్‌వెల్త్‌లో బ్రెజ్నేవ్ సిద్ధాంతాల వంటివి నూత్న సామ్రాజ్యవాది సిద్ధాంతాలకు చోటు లేకపోవడమే కారణం అని చెప్పవలసి ఉంటుంది.

అయితే, అడపాదడపా కొందరు ఈ కామన్‌వెల్త్ ఎందుకు? భారతదేశం అందులో ఎందుకు ఉండాలి? మొదలైన ప్రశ్నలు వేస్తూ, కామన్‌వెల్త్‌ను, కామన్‌వెల్త్‌లో భారతదేశం ఉనికిని విమర్శిస్తూ ఉడటం జరుగుతూనే ఉంది. కామన్‌వెల్త్‌లో ఉన్నందువల్ల వచ్చే నష్టం ఏమిటో ఎవ్వరూ చెప్పరు. ఏవో సమస్యలు తలకొని, ఆ సమస్యలు అట్లా ఉన్నాయి గనుక కామన్‌వెల్త్ నుంచి తొలగడం మంచిదని సలహామాత్రం ఇస్తూ ఉండటం గోచరిస్తున్నది. అసలు విషయం ఏమంటే, కామన్‌వెల్త్‌లో భారతదేశం ఉన్నా, లేకపోయినా, ఆ సమస్యలు ఉంటూనే ఉంటాయి. కామన్‌వెల్త్‌లో లేకుండా భారతదేశంలో ఆ సమస్యలను గురించి ఎంతగా అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చో, అందులో ఉండి అంత ఇదిగను తమ అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చు; విమర్శలు వెలువడవచ్చు. మరిఅనుబంధం లేకుండా చేసే విమర్శలు, చెప్పే సలహాలు సూటిగా, అనుబంధం ఉండి చేసే విమర్శలకు, చెప్పే సలహాలకు విలువ ఎక్కువ ఉంటుంది. అదే ఇక్కడ గ్రహించవలసిన విషయం.

అంతేగాక ఈ కామన్‌వెల్త్‌లో ఇప్పుడు శ్వేతజాతి రాజ్యాలకన్నా, శ్వేతేతర జాతి రాజ్యాల ఆధిక్యత అధికంగా ఉంది. అందువల్ల ఈ కామన్‌వెల్త్ అది కొన్ని అక్కరలేదనుకొంటే నిజానికి ఇందులోని శ్వేతజాతి రాజ్యాలు అనుకొంటూఉండాలి. అయినా ఆ రాజ్యాలు అట్లా అనడంలేదు కామన్‌వెల్త్ లక్షణము, వ్యవస్థా సిద్ధతి మారిపోయినాగనూడా, ఆ రాజ్యాలు ఈ మార్పులతో సర్దుకుపోతూ, ఈ మార్పులయొక్క ప్రభావానికి లోనవుతూ, తమ్ము తాము సరిదిద్దుకొంటూ వ్యవహరిస్తూ పోతూ ఉన్నాయి. అట్లా సర్దుకోలేని రాజ్యాలు ఉంటే బయటికి పోతున్నాయి అంటంవల్ల ఈ కామన్‌వెల్త్‌వల్ల ప్రయోజనం ఉన్నంతవరకు, అందులోనుండి భారతదేశం ఆదిగాగల రాజ్యాల విడబంధాలు చేసుకొని బయట ఎడవలసిన అవసరం కనిపించదు.

ఇట్లా ఈ కామన్‌వెల్త్ స్వరూప స్వభావాలు మారడంలో ఉన్న ప్రయోజనం ఏమిటంటే, ప్రపంచంలో అన్నిరకాల దేశాలు ఆర్థిక అభివృద్ధి విషయంలో, రాజకీయ అభివృద్ధి విషయంలో వివిధదశలలో ఉన్న దేశాలు సమస్యలు, ఆలోచనలు ఏమిటో తెలియడానికి, సూక్ష్మంలో మోక్షంగా ప్రపంచం యొక్క సరళమైన తీరుతెన్నులు ప్రత్యక్షంగా తెలియడానికి, అందుకు తగిన పరిష్కార మార్గాలను గురించి ఎదిరాజ్యాల పెద్దలతో చర్చించడానికి గూడా వీలు ఏర్పడి ఉంటుంది. ఇటువంటి అభిప్రాయాలు పెట్టుకొనే ప్రధానమంత్రి శ్రీమతి గాంధీ కామన్‌వెల్త్‌లోని అన్ని ఆఫ్రికా, ఆసియా రాజ్యాలపద్దతి ప్రకారం భారతదేశం కూడా నడుచుకోవలసి ఉంటుందన్నారు

కొందరు కొందరు రాజకీయ వేత్తలు గత కాలపు ఆలోచనా పద్ధతిలో, వర్తమానాన్ని గురించి కూడా ఆలోచిస్తూ ఉన్నందువల్ల, వారికి ఈ కామన్‌వెల్త్, అవీ ఏదో అబ్బెట్టుగా కనిపిస్తూ ఉంటాయి వారికి కొత్త ఆలోచన, కొత్త అభిప్రాయం పట్టదు అటువంటి వారిని ఇటువంటి విషయాలలో పట్టించుకోవలసిన అవసరం లేదు స్వతంత్ర దేశాల సమాలోచనా కేంద్రంగా ఉన్నంతవరకు ఈ కామన్‌వెల్త్‌కు కీర్తి అవసరం. మరి ఈ కామన్‌వెల్త్ అట్లా కాక ఇంకో విధంగా ఉంటుందని అండానికి లేదు. కాని కొందరు కామన్‌వెల్త్ రాజ్యాలలోని వారుకూడా, తమ తమ తత్కాల సమస్యలతో సముద్భవించినప్రయోజనా సాధనకు కామన్‌వెల్త్ ఉపయోగపడటం లేదని చిరాకు చెందటం గోచరిస్తున్నది అది పద్ధతిగా తోచదు. ఈ కామన్‌వెల్త్ ద్వారా ఎదో కొంత సాధించుకోవచ్చునని, ఆ సాదించుకోవలసింది మనం అనుకొన్నట్లుగానే సాధ్యంఅయి రావాలనుకోవడంమాత్రం పద్ధతిగా కనిపించదు. ముఖ్యంగా గడ్డు సమస్యలు వచ్చినప్పుడు, సానుభూతి, ఔదార్యం, కార్యదక్షత్వం వీనిని కలుపుకొని వ్యవహార పద్ధతిని నడిపించుకోవలసి ఉంటుంది. అది స్వప్రయోజన సాధనకే గాక, ప్రపంచ కల్యాణానికికూడా దారితీస్తుంది.

రష్యా నాయకులతో భారత్ కొత్తరాయబారి చర్చలు

మాస్కో, జనవరి 6: సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా నియమించబడిన శ్రీ డి.పి.ధర్ ఢిల్లీనుంచి నిన్న ఇక్కడకు వచ్చిన కొద్ది నిముషాలలో తన నియామకపు పత్రాలను సోవియట్ అధ్యక్షునికి సమర్పించడానికి ముందుగానే సోవియట్ అగ్రనాయకులు కొందర్ని కలుసుకొన్నారు. సోవియట్ దవుత్య మర్యాదల చరిత్రలో ఇది అపూర్వమైన సంఘటన అని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

శ్రీ ధర్ ప్రధాని ఇందిరాగాంధి ప్రయాణంచేస్తున్న విమానంలోనే ఇక్కడకు వచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ కె. జి. మజరోవ్‌తో జరిపే చర్చలలో శ్రీ ధర్ పాల్గొనడానికి భారత్‌పట్ల మర్యాద సూచకంగాను, ఉభయ దేశాల సద్భావ సంబంధాలను మరింత పటిష్టం చేసే చర్యగాను సోవియట్ పక్షం అంగీకరించింది.

శ్రీమతి ఇందిరాగాంధి లండన్ బయల్దేరి వెళ్ళగానే సోవియట్ నాయకులు ఎన్. కె. జైబకోవ్, ఎస్. కె. స్కచకోవ్, ఎన్. బి. పీర్యుబిన్ (ఉప విదేశాంగమంత్రి) ఎన్. ఎం. పెగోవ్‌లు విమానాశ్రయంలోని ప్రముఖుల గదిలో పిచ్చాపాటీ మాట్లాడడానికి శ్రీ ధర్‌ను ఆహ్వానించారు.

వారం పది రోజులలో శ్రీ ధర్ తన నియామకపు పత్రాలను రష్యా అధ్యక్షునికి సమర్పించగలరనుకొంటున్నారు.

—:o:—

మలప్పురం జిల్లా ఏర్పాటుకు ఖర్చు

నిజలింగప్ప విమర్శ

తిరువేంద్రం, జనవరి 6 : మలబార్ ప్రాంతంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతాలలో మలప్పురం జిల్లాను ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ వైఖరిని వివరించడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ తిరస్కరించారు. కాంగ్రెస్ వాదులు దూరంగా ఉండాలని మాత్రం తాను చెప్పగలనన్నారు.

శ్రీ నిజలింగప్ప పత్రికాగోష్ఠిలో కొత్తజిల్లా ఏర్పాటు సమస్యపై అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ అల్పసంఖ్యాక వర్గానికి కొన్ని భయాలు ఉంటాయని, ఆ భయాలను నివృత్తి చేయడం అధిక సంఖ్యకుల కర్తవ్యమని అన్నారు. కాని మతాల మధ్య ఉద్రిక్తతను స్పష్టించడమే కొత్తజిల్లా ఏర్పాటులో గల ఉద్దేశమైతే అది మంచి పనికాదని అన్నారు. ఆంధ్రలోను, మైసూరులోను జరిగినట్లుగా పరిపాలన సౌలభ్యం కోసమే అయినట్లయితే కొత్తజిల్లాలను ఏర్పాటు చేయడంలో ఎలాంటి తప్పు లేదన్నారు.

మలప్పురం జిల్లా ఏర్పాటు చాలా ఖర్చుతో కూడిన పని అని తెలిసిందని, రాష్ట్రం ఆర్థికంగా గడ్డు స్థితిలో ఉన్నప్పుడు ఈ ఖర్చు ఎంత వరకు ఉచితమో పరిశీలించవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ఆంధ్ర బి. టెక్ ఎం. టెక్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జనవరి 6: 1968 సెప్టెంబర్ అక్టోబరులలో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు యీ దిగువ పేర్కొన్న పరీక్షలలో కృతార్థులయిన అభ్యర్థుల నెంబర్లు యీ దిగువ ప్రచురిస్తున్నారు.

బి. టెక్ IV (కెమికల్ ఇంజనీరింగ్) (ఇంటిగ్రేటెడ్) పరీక్ష

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు: 90 91 95 97 99 100.

94 నెంబరు గల అభ్యర్థి ఫ్యూయల్ అండ్ మెటలర్జీ మినహా అన్ని సబ్జెక్టులలోను ఉత్తీర్ణుడయినాడు.

101 నెంబరు గల అభ్యర్థి థర్మోడైనమిక్స్‌లో ఉత్తీర్ణుడయినారు.

101 నెంబరు గల అభ్యర్థి ఫ్యూల్ అండ్ మెటలర్జీలో ఉత్తీర్ణుడయినాడు.

ఎం. టెక్ మొదటిసంవత్సరం (కెమికల్ ఇంజనీరింగ్)

మొత్తం పరీక్ష : లేదు
పార్టు (ఎ) 109 110
పార్టు II — (బి) లేదు.

ఎం. టెక్ రెండవసంవత్సరం (కెమికల్ ఇంజనీరింగ్)

మొత్తం పరీక్ష : లేదు.
పార్టు II (ఎ) 113.

1969 మేలో జరిగే పరీక్షలకు దరఖాస్తులు పంపడానికి జనవరి 11 ఆఖరు తేదీగా నిర్ణయించారు. అప్పటిలోగా పెనాల్టీ లేకుండా దరఖాస్తులు పంపించవచ్చు.

రాజమండ్రి లాడ్జిలో ఆత్మహత్య

రాజమండ్రి, జనవరి 6: ఇక్కడ ఒక లాడ్జిలో మకాముచేసి, తన పేరు కె. రామారావు—ఏలూరు అని రిజిస్ట్రేషను చేసుకున్న ఒక 25 సంవత్సరాల యువకుడు, రెండవ ఆటసినిమాకు వెళ్ళివచ్చి, తనగదిలో పడుకున్నాడు. అతడు ఉదయం తలుపుతీసి బయటకు రాకపోతే అనుమానించి వెనుకవైపు తలుపులు తెరచి పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ రాఘవరావు ఆధ్వర్యాన పరిశీలనచేస్తే చచ్చిపడియున్నట్లు ప్రక్కన మందు సీసాయున్నట్లు తెలిసింది. ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్ష జరిపించి శవాన్ని పోటో తీయించారు. దర్యాప్తు జరుగుతున్నది. (స్వ.వి.)

ఆర్థికాభివృద్ధియొక్క పరిస్థితులు

ఆర్థికాభివృద్ధి యొక్క ప్రారంభంతలో ప్రజలయొక్క నిజమైన తలసరి జాతీయ ఆదాయాన్ని (ధరలలో కలిగిన మార్పులను కూడ లెక్కలోకి తీసుకున్నజాతీయ ఆదాయం) బట్టి సర్వసాధారణంగా ఆర్థిక పెరుగుదలను కొలవడం జరుగుతుంది. భారతదేశంలో ఖచ్చితంగా ప్రస్తుతం ఎంతమంది కూలి పని చేస్తున్నారో సరైనభోగట్టా తీయడం సాధ్యం కావడం లేదు. లేక, వారు పనిచేసే గంటల రేటుల వివరం తెలియరావడంలేదు. పారిశ్రామిక దేశాలలో ఈ అంశాలను పరిగణలోనికి తీసుకుంటారు. మనిషి పని చేసే ప్రతిగంటను ఆర్థికాభివృద్ధిలో నిజమైన కొలబద్దగా గ్రహించ బడుతుంది. వాస్తవమైన జాతీయ తలసరి ఆదాయం యొక్క పెరుగుదలస్థాయి, అందువలన ఒక మనిషి గంటచేసే పని ద్వారా కలిగే నిజమైన ఉత్పత్తి అభివృద్ధి స్థాయికంటే తక్కువగా వుంటుంది. సకసక అటు వంటి దేశం తక్కువగంటలు పనిచేయిస్తుంది. లేక కార్మికశక్తి నుంచి పనివాళ్ళు విశ్రాంతికొరకో విద్యా విషయాల కొరకో వదలిపెట్టడం జరుగుతుంది.

19 వ శతాబ్దం వరకు ప్రపంచంలో ప్రతిఒక్కచోటకు ఆర్థికాభివృద్ధి మంద కొడిగా ఉంది. 19వ శతాబ్దపు అర్ధభాగానికి సాలుకు 1.6 శాతం చొ. ఒక మనుష్య గంటకు నిజమైన ఉత్పత్తిని చూపే అభివృద్ధి రేటును సాధించింది బ్రిటన్, ఆనాటికి ప్రపంచంలో కెల్లా బ్రిటన్‌దే పైచేయి (ఇక్కడ తదితర పేరరలలో సూచించే అంతరా ఒక ఎలనుష్యగంటకు నిజమైన ఉత్పత్తి జరిగే సాలుసరి అభివృద్ధి రేట్లను సూచించునవి.) 19 శతాబ్దపు చివరిభాగంలో అమెరికా సంయుక్తరాష్ట్రాలు (బ్రిటన్) కంటే ఉన్నతస్థాయిలో (ప్రారంభించింది) ఫ్రాన్సు (క్రింది స్థాయినుంచి (ప్రారంభించింది) వరుసగా 2.2 శాతం, 2.3 శాతం పెరుగుదల స్థాయిలను చూపెట్టినవి. 1880 ప్రాంతంలో మొట్ట మొదటిమారు ఖచ్చితమైన భోగట్టా అందిన దానిని బట్టి జపాన్ అప్పటికే 2.4 శాతంను అందుకో గలిగింది. మరల 1910—1930 మధ్యకాలంలో 4.5 శాతంను సాధించింది. ఆనాటికి ఇదే ప్రపంచంలోకల్లా మిగులు అంకె. అప్పటికి జపాన్ జనాభా పెరుగుదలకూడా ఉధృతంగానే వుంది.

1950 నుంచి వివిధ దేశాలలో గమనగట్టడం, 20—30 సం. లలో భారత దేశం ప్రముఖమైన పారిశ్రామిక దేశాలలో ఒకటిగా వుండగలదని మనం అంచనా వేసుకోవచ్చు. ఇటీవలనే పొందిన అనుభవంరీత్యా ఏదోకవిధంగా ఈనడకను ముందుకు నెట్టలేము. జపాన్ అనుభవంలో బహిర్గతమైన విషయమేమంటే, పారిశ్రామికపురోభివృద్ధికి మునుముందుగా వ్యవసాయకోత్పత్తి అభివృద్ధి చెందడం అతిముఖ్యమని)భారత దేశంలో వ్యవసాయకోత్పత్తిని అభివృద్ధి జేయడానికి తగు చర్యల గురించి ముందు సూచించడం జరిగింది.

పెట్టుబడి వినిమయంపై ఆర్థికాభివృద్ధి ప్రాయికంగా ఆధారపడి వుంటుందని అభిప్రాయం కలదు. భారతప్రణాళికా విధానంలో హెచ్చుభాగం ఈసమ్మకంపై ఆధారపడి జరిగింది. ఒకదేశంయొక్క ఆర్థికాభివృద్ధి స్థాయి ఆదేశం చేసే జాతీయోత్పత్తిని వినియోగం చేసే నిష్పత్తికిసంబంధించి వుంటుందని అంతర్జాతీయతావాళ్ళు ద్వారా మాటిపెట్టడానికి ప్రయత్నాలు జరిగాయి. మనం వారికి లభించిన భోగట్టాను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే ఈసిద్ధాంతం నిలబడలేదు. అతిశయచేసి పెట్టుబడి పొదుపుకు మయానికి గురిచేయబడింది. మరొక విషయమేమంటే జపాన్ వారు ప్రదర్శించిన అనుభవం. ఇంత పెట్టుబడి ముందుగా అవసరమగుతుందనుకునే దానికంటే బహుతక్కువ వినియోగాలతో పారిశ్రమలను అభివృద్ధి పరచవచ్చు అని వారి అనుభవం బోధిస్తున్నది అత్యంత ఆధునికమైన సాంకేతిక విజ్ఞానం శ్రమను పొదుపు చేయడమే గాక పెట్టుబడిని కూడా పొదుపు చేస్తుంది. పరిశ్రమలలో పెట్టుబడి వినిమయం అవసరమే వాంఛనీయమే కాని మును ముందుగానే ఊహించిన అంశం ప్రముఖ స్థానాన్ని అక్రమించరాదు.

ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రవిత అంశాలను గురించి మనం వెతకడం ప్రారంభించినప్పుడు ఆర్థికంగారంగాలకు, ఆ వెలుపలనున్న సాంఘిక రాజకీయ శాస్త్రాలకు పోవలసివుంది. ఇక్కడ మూడు ప్రధాన విషయాలున్నాయి. శక్తి సహజ వ్యాపారం, విద్య. శక్తి అనునవి కృత్రిమ శక్తిని వుద్దేశించి చెప్పేదికాదు. ప్రజలయొక్క శారీరక మానసిక శక్తులకు సంబంధించినట్టిది. జాతీయ చరిత్ర మనుగడలో వీటికి జలీయమైన స్థానముంటుంది.

సాహస వ్యాపారమనే మాటకు అర్థం మేమంటే తన స్వంత ధనాన్ని వినిమయ పర్చడానికి నూతన మార్గాలు వెదకడం. పరికొత్త విషయాలలో ఇతరుల డబ్బును వ్యయపర్చడం కాదు. అభివృద్ధిచెందే దేశాలలో బహుశః పెట్టుబడి కంటే అతీతమైన అపురూపమైన లభ్యపడని సాధన సంపత్తులే ఈ సాహస వ్యాపారకరమావధి. ఈ సమస్యపై ఆర్థిక శాస్త్ర వేత్తలు సునిశితంగా పరిశీలనలు జరిపారు. ఎవరెట్ హెజ్‌జన్, హిర్ష్‌మన్ అనేవారు అమెరికాలోనూ, స్విట్జెరెన్ ఆక్స్‌ఫర్డులోనూ ఏకకాలంలో ఒకే నిర్ణయానికి వచ్చారు. "హెచ్చుతగ్గులు లేని అభివృద్ధి" పారపాటుతో కూడిన దని వారన్నారు. 'హెచ్చుతగ్గులుంటే అభివృద్ధి" విధానం కొందరికి అసూహ్యమైన అనేక లాభాలు గడించడానికి గాలిపాటు వలె తోచ్చడవచ్చు. ఎనప్పటికి ఇది సాహస వ్యాపారాన్ని పెంచగలుగు తుందన్నారు వారు.

ఇక విద్య యొక్క ఆర్థిక విలువను గురించి సందేహమే లేదు. భారత విద్యా విధానం దారుణమైన ఎగుమదు దిగుడులలో వున్నది. ప్రాథమిక విద్యాలయాలు అతి తక్కువగాను కళాశాలలు అతి ఎక్కువగాను వున్నాయి. త్వరత్వరగా వీటిని సర్దుబాటు చేయాలనుకున్న వుటికీ ఇంకా పరిస్థితి ఇదే. మరోవైపున జపాన్ 1890 నాటికే ప్రాథమిక విద్యావిధానాన్ని సర్వత్రా ప్రవేశపెట్టింది. అప్పటికది చాల పేద దేశం పిమ్మట ఎన్నటికో కళాశాలలో పెద్ద మొత్తాలను ఖర్చు పెట్టింది. జపాన్ ఆర్థికాభివృద్ధికి ఇది అత్యంత ప్రముఖ పాత్రను గ్రహించింది. 1945 తరువాత విద్యపై భారీ ఎత్తున ఖర్చుపెట్టిన ఫలితమే కావచ్చు. బ్రిటన్‌లో కూడా ఆర్థికాభివృద్ధికి ఇటీవలే మంచి మరుకుదనం ఏర్పడింది. విద్యావిషయకంగా ఏదైనా ఖర్చు చేసినట్లయితే దాని సత్ఫలితాలు అనుభవించడానికి 10 సం. మించి సమయం పడుతుంది. అందువలన తక్షణ ఫలితాలను ఆశించే రాజకీయవాదిని ఇది ఆకర్షించజాలదు.

ప్రొఫెసర్ కాలిన్ క్లార్క్

2.2 శాతానికి తగ్గకుండా నిలబడాలని తీర్మానించుకున్నారు. కెనడా ఆస్ట్రేలియా రేట్లు కూడా అంతగే వున్నవి. కొన్ని దశాబ్దాలపాటు అమిత తక్కువగాను అస్థిరంగాను అభివృద్ధిని కలిగి వున్న బ్రిటన్‌లో 1960 నాటికి 3.2 శాతం అభివృద్ధి కనబడింది. దీనికి విరుద్ధంగా ఆరోపణలు వున్నప్పటికీ ఈఅంకెను పరిగణింపవచ్చును. సోవియట్ రష్యా రేటు 2 శాతం మాత్రమే. ఇది అమెరికాకంటే కూడ తక్కువగాఉంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలను అధిగమించ వలసిన సోవియట్ రష్యా క్రమేణ మరింత వెనకబడిపోతున్నది.

అభివృద్ధి చెందుతూ వున్న దేశాలలో నిజమైన తలసరి జాతీయ ఆదాయం యొక్క అభివృద్ధి రేటు 2.2 శాతంగా వుంటే భారతదేశంలో సాలుకు 1.5 శాతం గావుంది. ఒక్కమారు పారిశ్రామికీకరణ విషయంలో ఒకానొక స్థాయికి చేరుకున్నట్లయితే ఈ అభివృద్ధి రేట్లు మరికొంత పుంజుకోవడానికి అనుకూలమైన శుభసూచనలు కనబడుతున్నవి. తైవాన్‌లో దక్షిణ కొరియాలో, మెక్సికో ఇలాగే జరిగి ఇప్పుడు 3శాతమో అంతకుమించో అభివృద్ధి కనబడుతూవుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని స్థాయికి భారత దేశంలోని తలసరి ఉత్పత్తిని పెంచాలంటే వ్యవసాయోత్పత్తిని 3 రెట్లుగానూ, కర్మాగారోత్పత్తిని 30 రెట్లుగానూ పెంచవలసి వుంటుంది.

ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలలో ఒకటి వ్యవసాయ సంబంధ శక్తిని పుద్దేశించి చెప్పినదికాదు.

'కామన్వెల్త్ నుంచి భారత్ వైదొలగదు'

లండన్‌లో ఇందిరాగాంధి స్పష్టీకరణ

లండన్, జనవరి 6

అన్యథాభావిలో ఏనాడూగూడా కామన్వెల్త్‌నుంచి వైదొలగే ఉద్దేశం భారత్‌కు లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడకు వచ్చినవెంటనే స్పష్టం చేశారు.

ప్రపంచ, రాజకీయ, ఆర్థిక సమస్యలపై వివిధ దేశాలనేతలు ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొనడానికి కామన్వెల్త్ సరియైనవి అంతర్జాతీయ వేదిక అని, ఈ అభిప్రాయాలు మార్చిడి చాలా ప్రయోజన దాయకంగా ఉంటున్నదని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి భారత్‌లో జరిపిన ఒక పత్రికా గోష్ఠి గురించి ఇక్కడ పత్రికలలో వార్తలు తప్పుగావచ్చాయి. అవిఅననుకూలమైన వ్యాఖ్యలకు దారితీశాయి. దీనిలో కామన్వెల్త్‌లో భారత సభ్యత్వం కొన సాగుతుందా లేదా అనేది ప్రధాన చర్చనీయాంశం అయింది. బ్రిటిష్ పాత్రికేయులు దీనిని గురించి నిరంతంగా ప్రశ్నిస్తున్నారు.

"మేము కామన్వెల్త్‌ను విడనాడతామని నేను చెప్పినట్లు వచ్చిన వార్తలలో ఏమాత్రం నిజంలేదు." అని ప్రధాని స్పష్టం చేశారు.

"ఆ పత్రికా గోష్ఠిలో నేను చెప్పిన విషయాలివి. ఒక క్లబ్బు కానీయండి, ఒక సంఘం కానీయండి తన సభ్యులకు ఉపయోగ పడినంత కాలం అది కొనసాగుతుంది. ఉపయోగపడనప్పుడు, దానంతటదే మాయ మవుతుంది అని శ్రీమతి ఇందిరా గాంధి తెలిపారు.

కామన్వెల్త్ విషయంలో భారత వైఖరి విస్పష్టమైనదేనని, అందుచేతనే కామన్వెల్త్‌పై నీడబోమని పార్లమెంటులో కూడా మళ్ళీ చెప్పమని ఆమె అన్నారు.

ప్రింటులు చేసిన ముదురు ఎరుపు పెన్సిళ్ళను ధరించిన శ్రీమతి ఇందిరాగాంధి విలేఖరుల ప్రశ్నలకు సమాధానం యివ్వడానికి ముందు, గాట్విక్ విమానాశ్రయం నిద్ద జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతులలో ఎక్కువ మంది భారతీయులు వున్నారు.

కామన్వెల్త్ ప్రధానుల సభ ముందున్న ముఖ్య సమస్యలు ఏవని మీరు భావిస్తున్నారు? అని అడగ్గా అన్ని సమస్యలు రాజకీయ, ఆర్థిక సమస్యలు ముఖ్యమని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. ఏ ఒక్క సమస్యా, యితర సమస్యలను ప్రక్కకు నెట్టి వేయరాదన్నారు.

చైనా సమస్యను గురించి మీరు ప్రస్తావించ గలరా అని అడుగగా, ఆసియా పరిస్థితులో భాగంగా అదిచర్చకు రావచ్చునని ఆమె చెప్పారు.

ఒక సంస్థ తన సభ్యులకు ప్రయోజనం కల్గించినంత వరకే దాని మనుగడ అని శ్రీమతి ఇందిరాగాంధి మళ్ళీ చెప్పడం వల్ల సభలో కొత్త దోరణి ఉత్పన్నం కావచ్చు.

భారత ప్రధాని ఇక్కడ కొద్ది కాలం మాత్రమే ఉన్నప్పటికీ, కెనడా ప్రధాని పియరీ ట్రూడియోకు మధ్య చేయబడిన సమావేశం ఫలప్రదమైనదని శ్రీమతి ఇందిరాగాంధి [illegible] బస చెప్పారో ఆహోటల్లోనే తనబసకుదిర్చుకోవలసిందిగా కెనడా ప్రధాని ఇక్కడకు రాకముందే కోరివున్నారు.

తత్ఫలితంగా భారతీయ ప్రతినిధి వర్గం నాయకులు సాధారణంగా బస చేసే క్లారిడ్జెస్ హోటల్‌లో ఆయనకు బస ఏర్పాటు చేశారు. మామూలుగా అయితే కెనడా ప్రధానిగా వున్న వ్యక్తి డోర్ చెస్టర్ హోటల్‌లో వుంటారు.

లండన్‌లో ప్రధాని కార్యక్రమం

బ్రిటన్‌లోని వ్యాపారాత్మాగాంధి శత జయంత్యుత్సవ సంఘం సభ్యులు ఈ వేళ మధ్యాహ్నం ప్రధాని ఇందిరాగాంధితో సమావేశమవుతారు. ఆ తర్వాత శ్రీమతి ఇందిరాగాంధి తావిస్టాక్ స్క్వేర్‌లో మహాత్మాగాంధి విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనులు ఈ వేళ ఉదయమే జరుగవలసి వుంది. కాని దానినిమధ్యాహ్నానికి వాయిదావేయడం వల్ల ముఖ్యమైన సమస్యలపై కామన్వెల్త్‌లోని యితర దేశాల నాయకులతో భారత ప్రధాని ఇష్టాగోష్ఠి చర్చలు జరపడానికి వీలు చేసి వుంటారని వూహాగానం చేస్తున్నారు.

ఈ వేళ సాయంకాలం భారత ప్రధాని బ్రిటిష్ రాణి ఎలిజబెత్‌ను కలుసుకొంటారు. బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికార కార్యక్రమాలలో పాల్గొంటారు. భారతీయ విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తారు. మంగళవారం నాడు లండన్ శివారు సౌథాల్‌లో భారతీయ కార్మిక సంఘం సమావేశంలో ప్రసంగిస్తారు. బుధవారం నాడు భారత హైకమిషనర్ నివాసంలో విందు చేస్తారు.

శుక్రవారం నాడు భారతీయ-పాత్రికేయుల సంఘం విందుకు హాజరవుతారు. భారత హైకమిషనర్‌కు చేసే విందులో పాల్గొంటారు.

అదే రోజు రాత్రి 9.20 గంటలకు స్వదేశం బయల్దేరుతారు.

—:o:—

కేరళలో విద్యార్థుల డిటెన్షన్ పద్ధతి

రద్దుచేస్తున్నట్లు ప్రకటన

తిరువేంద్రం, జనవరి 6 : కేరళలోని కళాశాల విద్యార్థుల డిటెన్షన్ పద్ధతిని తీసివేస్తున్నట్లు రాష్ట్ర విద్యా శాఖామంత్రి శ్రీ సిహాబ్. మహ్మద్ కోయా మొన్న ఇక్కడ తనను కలుసుకొన్న విద్యార్థుల ప్రతినిధులలో చెప్పారు. ప్రభుత్వమూ, విశ్వవిద్యాలయమూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశాయని [illegible] తెలిపారు.

దినఫలం

నూతనవ్యవహారాలు జనవరి 7 మంగళవారం—పంచమి కా. 8 బుధవారం—ఉదయం గం 6—5 వరకు తిథి పంచమి కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలు: జనవరి 7 మంగళవారం—తిథి మంచిదికాదు. ఉదయం గం 7.27 వరకు నక్షత్రం మంచిదికాదు. (అనందయోగం మంచిది.) తరువాత సామాన్యం (కాలదండయోగం సామాన్యం) 8 బుధవారం—ఉదయం గం 6—59 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. ఉదయం గం 9—12 వరకు నక్షత్రం సామాన్యం (వరయోగం మంచిదికాదు) తరువాత మంచిదికాదు (స్థిరయోగం సామాన్యం)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మదినఫలం: జనవరి 7— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు క్రమమీద నెరవేరతాయి. కొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుషు వ్యక్తి మిమ్మల్ని వ్యతిరేకించే ప్రమాదం ఉంది. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మార్పులకోసం ప్రయత్నం చేయడానికి యిది సమయంకాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడి సర్దుకుంటాయి. విద్యార్థులు క్రమమీద కృతార్థులు కావచ్చును.

7_1_1969 మంగళవారం

శ. సం. 1890 పుష్య మాసం 17

మేషం

వ్యాపారంలో మీరు యిది వరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. అశ్వినీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో మీ పంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది, స్థిరాస్త

దేశంలో అరాచకానికై కమ్యూనిస్టుల యత్నం

శ్రీ చవాన్ చారిత్రిక జాతి అభ్యున్నతికై కాంగ్రెసును గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి

బరంపురం, జనవరి 6:

దేశాన్ని అరాచకస్థితిలోకి ఈడ్చి, తద్వారా తమ ప్రయోజనాలు సాధించుకోవాలన్న ఎత్తుడితో కమ్యూనిస్టులు పని చేస్తున్నారని కేంద్ర యోజనామంత్రి శ్రీ వై బి చవాన్ హెచ్చరించారు.

శ్రీ చవాన్ నిన్న ఇక్కడ జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఉద్దేశ్యం ప్రకారం పనినిలిచిపోతే ప్రజల అసంతృప్తిని తమ ప్రయోజనాలకు వినియోగించుకోవచ్చునని భావిస్తున్నారని ప్రజలు సుఖశాంతులతో జీవిస్తుంటే ఒక్కడుకూడా కమ్యూనిస్టు కాజాలడన్న విషయంవారికి బాగా తెలుసునని అన్నారు.

కమ్యూనిస్టులు విదేశీ భక్తులని ఆయన ఖండించారు.

"బ్రిటిష్‌వారి హయాంలో స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్నప్పుడు ఈ కమ్యూనిస్టులు ఎక్కడ వున్నారు? మన మాతృదేశం ప్రమాదకర స్థితిలో వున్నప్పుడు వీరు ఏ మూల కూర్చున్నారు? 1962లో చైనా దాడి చేసినప్పుడు ఈ కమ్యూనిస్టులు ఏమయ్యారు? వీరు దేశ ప్రజలతో కలసి దేశ రక్షణకు పూనుకొనడానికి బదులు, చైనా మన మీద దాడి చేయలేదు అని చెప్పేంత వరకు వెళ్ళారు" అని చవాన్ నిశితంగా విమర్శించారు.

నాల్గవ సార్వత్రిక ఎన్నికల తర్వాతఅవల్ంబించిన కాంగ్రెసేతర బ్యూ సంఘటన ప్రభుత్వాలను ప్రస్తావించి, ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనట్లు, రుజువు చేసుకున్నాయని బీహారులోనేకాక పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లలో కూడా ఈ ఐక్య సంఘటన ప్రభుత్వాలు విఫలమైన ఫలితంగానే మధ్యంతర ఎన్నికలు జరుగబోతున్నవని ఆయన అన్నారు.

వివిధ రాజకీయ పార్టీలతో ఏర్పడిన ఐక్య సంఘటన ప్రభుత్వాలు భిన్న దృక్పథాల ఫలితంగా అంతర్గత వివాదాలు ఏర్పడి పతనమైనవని, ఇక కమ్యూనిస్టుల నాయకత్వంలో గల కొన్ని ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాలలో అశాంతిని, ఘెరావోలను, బంద్‌లను ప్రోత్సహించడం ద్వారా సంక్షోభాన్ని సృష్టించడానికేవనిచేసినవని మంత్రి చెప్పారు.

"మీరు దేశాన్ని రక్షించదలచితేకాంగ్రెస్‌కు వోటువేయడం మినహా మార్గాంతరంలేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం ద్వారా ప్రజల సంక్షేమానికి సహకరించాలి" అని శ్రీ చవాన్ ప్రజలకు ఉద్బోధించారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 6 : సుప్రసిద్ధ తత్వవేత్త, పండితుడు డాక్టర్ భగవాన్‌దాస్ శతజయంతి సందర్భంగా జనవరి 12న 20 పైసల ప్రత్యేక తపాలాబిళ్ల విడుదల చేస్తారు.

ఉచిత జ్యోతిషము

పుట్టిన దినం లేక సమారు వయసు, పేరు తెలుపుమా పోస్టేజికి 1 రూపాయి స్టాంపులు ఈ క్రింది చిరునామాకు పంపిన మీ భవిష్యత్తు తెలిపెదము. శ్రీ జయరామ జ్యోతిషాలయం, నంద్యాల, కర్నూలు జి॥

సిటి సివిల్ కోర్టు, మద్రాసు

O. S. No. 3575/1968

వాదులు: మెసర్స్ పద్మా & కంపెనీ.

ప్రతివాదులు: శ్రీ షణ్ముగానంద స్టోర్స్, పాకాల, చిత్తూరు జిల్లా. (ఆం. ప్ర.)

ఋణంలో సహా రు. 3618-70 రాబట్టుటకై దాఖలైన పైదావా 10—1—69తేదీ III వ అసిస్టెంట్ జడ్జి వద్ద విచారణకై వాయిదా వేయబడియున్నది. ఆనాడు ప్రతివాదులు కోర్టుకు హాజరుగానిచో, దావా ఏకపక్షంగా విచారింపబడును.

కే. సి. జాకొబ్ & ఎస్. కే. ఎల్. రతన్, వాదుల తరపు అడ్వకేట్లు, మద్రాస్.

పేరు మార్పు

కడప జిల్లా, రాయచోటి తాలూకా, రాయచోటి గ్రామ కాపరస్థులైన పోలేబల్లె పిచ్చయ్య శ్రేష్ఠిగారు తమ కూతురి కుమారుడు బచ్చు లక్ష్మీనారాయణ శ్రేష్ఠిగారి పౌరనుడు బచ్చు నరసింహులు అను పేరుగల నన్ను దత్తస్వీకారము చేసుకొని మదనపల్లె సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో 4వ పుస్తకం 19వ వాల్యూం 117వ 119పుటలలో 1965సం॥పు 46 నెం॥లో తమ యావదాస్తిని నాకు సంక్రమింప జేసి ఉన్నారు. అదిలగాయతి నేను పోలేబల్లె నరసింహయ్య గుప్త అను పేరిట నా సర్వవ్యవహారాలు జరుపుచున్నాను. పోలేబల్లె నరసింహయ్యగుప్త.

బహిరంగ ప్రకటన

సికింద్రాబాద్‌లో క్రొత్త బోలక్‌పూరునందలి 6—4—502 నుంటిలో నివసించు శ్రీ వి. పడిగయ్య అను వాక్కలుంటు మిస్ ఈశ్వర్ వెరోనికా మార్టిన్ వద్ద సికింద్రాబాద్ లాలాగూడాలోని తార్నాకాయందలి 1—53 ఇల్లు కొనదలచియున్నారు. ఎవరికైనా ఈ అమ్మకం విషయములో ఎట్టి క్లెయిమునగాని లేక ఆక్షేపణలుగాని వున్న, అట్టివారు వెంటనే యీ క్రింది సంతకందారుని కలుసుకొని తమ ఆక్షేపణకు లేక క్లెయిమునకుసంబంధించిన టైటిల్ డీడ్సు మేనైనతమవద్ద వున్న ఈ నోటీసు తేదీనగాయతు 10 రోజుల్లో చూపవలెను. అట్లు చేయనిచో ఈ అమ్మకం విషయంలో ఎవరికి ఎట్టి ఆక్షేపణలు లేవని, భావించబడి, అమ్మకపు వ్యవహారము పూర్తిచేయబడును.

(సం) కే. సూర్యనారాయణ,

శ్రీకాకుళంజిల్లా ఉగ్రవాదుల అరాచక చర్యలు

జనసంఘం నాయకునిపిర్యాదు

విజయవాడ, జనవరి 6: శ్రీకాకుళంజిల్లా ఏజన్సీ ప్రాంతాలలోని ఉగ్రవాద కమ్యూనిస్టుల అరాచక చర్యలను తుదముట్టించటానికి ఆంధ్ర ప్రభుత్వం పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలతో కలసి సమన్వయంగా ఒకేసారి పోలీసు ఆక్షన్ చర్యలు తక్షణమే తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ జనసంఘవిభాగ్ కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు సూచిస్తూ ఆంధ్రముఖ్యమంత్రికాను బ్రహ్మానందరెడ్డికి ఒక వినతిపత్రం సమర్పించారు.

శ్రీ కృష్ణమోహనరావు శ్రీకాకుళంజిల్లాలోని పార్వతీపురం ఏజన్సీ ప్రాంతాలు, పశ్చిమగోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతాలు కృష్ణాజిల్లా దివితాలూకా ప్రాంతాలు పర్యటించి అచ్చటి గిరిజన సమస్యలను, ఉగ్రవాద కమ్యూనిస్టుల దుశ్చర్యలను పరిశీలించి ముఖ్యమంత్రికి తెలియచేశారు.

ఉగ్రవాదుల ఉద్యమ రూపం యిప్పుడు మారిందని, అనేకమంది కార్యకర్తలు యిప్పుడు వారి స్వస్థలాలలో కనిపించటం లేదని పీరందరు కొండ ప్రాంతాలలో రహస్య ప్రవాసం చేస్తున్నారని భావించబడుతోందని అందువల్ల ఒక హెలికాప్టర్‌లో ఒకబ్రిగేడ్ నాక్యులర్ సహాయంతో వారి ఉనికిని తెలుసుకొని తక్షణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.

పార్టీల అసమర్థత: పోలీసుల ఉపేక్ష

ఉగ్రవాదులను ఎదుర్కోటానికి రాజకీయ పార్టీలు సమర్థవంతంగా కృషి చేయటం లేదని, ప్రజలకు అధికారులు రక్షణ కల్పిస్తే ప్రజలే ఆ పనికి సిద్ధంగావున్నారని, కాని పోలీసు అధికార బృందం అంతా అవినీతిమయమై కార్యాచరణకు పూనుకోటం లేదని ఆరోపించారు. ఇంతకాలంగా లాటీలు, దోపిడీలు జరుగుతున్నా అగ్ర నాయకులనెవ్వరినీ యింతవరకు అరెస్టు చేయకపోవటమే యిందుకు తార్కాణం అన్నారు. గిరిజనులు ఎప్పుడూ భూమి వున్నా వ్యవసాయం మీద ఆసక్తిచూపక ఉగ్రవాదకమ్యూనిస్టులచే ప్రేరేపితులై దోపిడీ కార్యక్రమాలకి పూనుకుంటున్నారని వివరించారు.

వ్యవసాయ అభివృద్ధి

ఈ ప్రాంతాలలో వ్యవసాయం చేసేవారు ఎక్కువగా గిరిజనేతరులే వున్నారని, కాని ప్రభుత్వం వారి కేమీ సౌకర్యాలు కల్పించటం లేదని ఆరోపించారు. అక్కడ ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ, ప్రభుత్వానికి భూమి శిస్తు చెల్లిస్తున్న రైతులను పోలీసులీసుకొనటానికి ప్రభుత్వంకీలిచ్చిందని యిదిఅన్యాయమని, గిరిజనులందరికి భూమి పంచగా మిగిలే భూమిని రైతులకు వ్యవసాయం చేసుకునే అవకాశం యిచ్చి ఏజన్సీ కాని ప్రాంతాలలో రైతులకు కార్మికులకు యిచ్చే పరపతి యితర సౌకర్యాలను కల్పించినట్లయితే అక్కడ ప్రజలకు తిండి లోటు వుండదని ఆశించారు.

షెడ్యూల్ ట్రైబ్స్ కార్పొరేషన్

20 లక్షల రూపాయల పెట్టుబడితో 1956 లో గిరిజనుల ప్రయోజనం కోసం స్థాపించబడిన యీ కార్పొరేషన్ గిరిజనులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని, యీ కార్పొరేషన్ అధికారులు అవాయకులైన గిరిజనులను మోసగించి తగు స్వార్థప్రయోజనాలను సాధించుకుంటున్నారని ఆరోపించారు.

గిరిజనుల పరిస్థితి

దేశం స్వాతంత్ర్యం అనుభవిస్తున్న యీ కాలంలో కూడా గిరిజనులు యీ ఏజన్సీ ప్రాంతాలలో దుంపలు, ఆకులు తిని బ్రతకటం ధాన్యాగారమని పేరు పొందిన ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రాంతపు ప్రజలు యింకా ఆటవిక జీవితాన్ని గడపటం నాగరిక ప్రభుత్వానికి అవమానం అని, అందువల్ల ప్రభుత్వం ఒక వైపున సర్కిల్‌బరి ఉగ్రవాదుల దుశ్చర్యలను తుదముట్టిస్తూ, వేరొక వైపున గిరిజనుల పరిస్థితులను మెరుగుపరచడానికి తీవ్రమైన కృషి చేయాలని సూచించారు.

ప్రజల పరిస్థితి

ఉగ్రవాదుల కిరాతక చర్యలు, ప్రభుత్వపు ఉపేక్ష, అధికారులలోనీలోపాలు, అక్కడి ప్రజలు ఉత్సాహము, ఆత్మ విశ్వాసము, చైతన్యము కోల్పోయారని, అందువల్ల గిరిజనులలో సహా అక్కడి ప్రజలలో దేశభక్తిని ప్రబోధించి చైతన్య పూరితులు చేసి వారికి అన్నివిధాల అండదండలుగా వుండి ప్రభుత్వం అక్కడి ప్రజలలో నవ చైతన్యం కలిగించి ఆత్మవిశ్వాసాన్ని పునర్వికసింపచేసి అభివృద్ధి సాధించాలని విజ్ఞప్తి చేశారు.



సింగరేణి కాలరీస్ స్టేడియం గ్రౌండ్సులో జరిగిన ఖమ్మంజిల్లా అటా పోటీల్లో బహుమతి ప్రదానం గావిస్తున్న శ్రీమతి నిర్మలా రామచంద్రారెడ్డి. (జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ రామచంద్రారెడ్డి, సతీమణి.)

రాష్ట్ర వార్తలు

హరిజనులకు నివేశన స్థలాలు

కొప్పర్రు గ్రామంలో పట్టాలు పంపిణీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 6 : గాంధి శతజయంతి సందర్భంగా ప్రతిపాడు సమితిలోని కొప్పర్రు గ్రామంలో 85 హరిజన కుటుంబాలకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు నివాస స్థలాలకుపట్టాలు ఇచ్చారు. హరిజనవాడ ఉపయోగార్థం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ప్రతిపాడు సమితి అధ్యక్షుడు శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, హరిజనులకు నివేశస్థలాలు హరిజనవాడలకు విద్యుదీకరణ కార్యక్రమాలు అంచెలవారీగా జరుగుతాయని, ఎందుకుగాను ఒక్కొక్క గ్రామానికి రు 40 వేలు ఆవసరమని చెప్పారు. రక్షిత మంచినీటి సరఫరా పథకం అమలు చేసేందుకు గ్రామస్థులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పాఠశాల భవన నిర్మాణానికి హరిజనులు కుటుంబానికి రూ 25లు వంతున యిస్తామని తెలియ జేశారు. ఈ నిర్ణయం హరిజనులలో చైతన్యానికి సూచ్చునక, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి పరిషత్తు 5 శాతం గ్రాంటు ఇస్తుందని పరిషత్తు అధ్యక్షుడుతెలియజేశారు. శ్రీ చెట్టి కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో గౌతమ రాజయోగ వ్యాయామ సాధనాశ్రమం

రాజమండ్రి, జనవరి 6 : రాజమండ్రిలో శ్రీ గౌతమి గ్రంథాలయావరణలో రిటైర్డ్ బర్మాషెల్ ఉద్యోగి, యోగాసన విద్యా ప్రవీణులూ అయిన శ్రీ శిష్ట్లా సత్యనారాయణ మూర్తిచే నిర్వహించబడుచున్న శ్రీ గౌతమి రాజయోగ వ్యాయామ సాధనాశ్రమం అష్టమ వార్షికోత్సవము, లోక్‌సభ సభ్యులు శ్రీ దాట్ల బలరామరాజు అధ్యక్షతను జరిగింది.

నవభారత గురుకుల వ్యవస్థాపకులు శ్రీ తన్నీరు బుల్లయ్య సభా ప్రారంభం చేస్తూ, పాశ్చాత్య విజ్ఞాన శాస్త్రజ్ఞులకుకూడా ఆందనిధీ మునకందుబాటులో ఉండి ఈనాటికీ మన దేశపు నిలువలను నిలిబెట్టినది ఒక్కయోగవిద్యయేఅన్నారు. పతంజలి పరవడి బెట్టి మన కందించినది. ఈ నాటికీకొందరి వద్దనైనా నిలచి యున్న ఉత్తమోత్తమ లవసర విద్య యోగ విద్య అని అన్నారు.

యోగాసనముల చిరకాలంగా నిత్యమూ అనుష్ఠిస్తూ ఉన్న వృద్ధులు శ్రీ ఆచంట వేదరాజశర్మ (81) శ్రీ చింతలూరి సాంబశివరావు (80) ఈ సభకు ప్రత్యేకంగా వచ్చారు.

గౌతమి వ్యాయామ కళాశాల ప్రధాని శ్రీ అడ్డూరి నారాయణరావు, ప్రకృతి చికిత్సా నిపుణులు పహిల్వాన్ శ్రీ గాడేపల్లి సోమరాజులుకూడా ఆహూతులుగా వచ్చారు.

చాలుత శ్రీ కొవ్వూరి నాగిరెడ్డి (వాణిజ్య మండలి అధ్యక్షులు—ఈ సంస్థలో శిక్షితులూ) స్వాగతం చెప్పారు. కార్యదర్శి చేబియ్యం వెంకట్రామయ్య కార్యదర్శి నివేదిక చదివారు.

పిఠాపురంతాలూకా ఇల్లిందపాడు సత్యానంద ప్రస్థాన ఆశ్రమ నిర్వాహకులు శ్రీ జి. తిరుపతిరావు ప్రత్యేకాహూతులుగా వచ్చి, కొన్ని ఆసనములు చేసి ప్రదర్శించి, అవి ఏయే వ్యాధుల పోగొట్టునో శరీరంలో ఏ భాగాలకు పటుత్వమిచ్చునో వివరించారు.

శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణ కొన్ని ఆసనములు ప్రదర్శించి రాజయోగంపై ప్రసంగించారు.

తర్వాత ఈ సంస్థ శిక్షితులు యోగాసనములు ప్రదర్శించారు. వీరిలో సర్వశ్రీ పంచిరాజు శివరాం, కొండేపూడి రమణమూర్తి, జూపూడి బాబూరావు, ఎస్. వీర్రాజు, మాపూరి సుబ్రహ్మణ్యం, అప్పన శేషాచలం, కాకు పర్తి శంకర్రావులకు రజితపతకములను సభాధ్యక్షులు శ్రీ బలరామరాజు బహూకరించారు.

శ్రీ పోతుకూచి సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు. శ్రీ దుర్గా వెంకటు రమణరావు ఈ సంస్థ నిర్వహణ సంఘాధ్యక్షులు తమ గురువులు శ్రీ శిష్ట్లా సత్యనారాయణ మూర్తి, శ్రీ తిరుపతిరావులను కాశ్మీరు శాలువలతో సత్కరించారు.

శ్రీ చేబియ్యం వెంకట్రామయ్య వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

పిడుగురాళ్ల సమితి బడ్జెట్

అంచనాల ఆమోదం

పిడుగురాళ్ల, జనవరి 6: పిడుగురాళ్ల పంచాయతీ సర్వసభ్య సమావేశం యిటీవల సమితి అధ్యక్షులు శ్రీ నందేల ఆంజనేయులురెడ్డి అధ్యక్షతన జరిగింది. 1968—69 సవరించిన బడ్జెట్‌ను 69—70 బడ్జెట్‌అంచనాలను బి. డి. ఒ. శ్రీ ఎస్. సిహెచ్. వెంకన్న ప్రవేశపెట్టగా సమావేశంవారు ఆమోదించారు. రహదారులు సవరణ క్రింద రు. 61 000లు, అంచనా క్రింద రు. 1,21,000 లును, వ్యవసాయము సవరణ క్రింద రు. 18,700లు,అంచనాక్రింద రు.1,17890, ప్రాథమికవిద్య సవరణ క్రింద 5,35,460లు, అంచనా క్రింద రు. 5,68,160 లును, పశుపోషణ సవరణ క్రింద రు. 26,800 లు, అంచనా క్రింద రు. 30,800 లును, సాంఘిక సంక్షేమము సవరణ క్రింద రు. 20,000లు, అంచనా క్రింద రు. 20000 లును,చిన్న నీటి వనరులు సవరణ క్రింద రు. 19,000లు,అంచనాక్రిందరు.30,000లు, గ్రామీణ నీటి సరఫరా సవరణ క్రింద రు. 30 000 లు, అంచనా క్రింద రు. 60000 లును, రైతులకు అప్పులిచ్చు సభకుసవరణ క్రింద రు. 2,34,310లు, అంచనాక్రింద రు. 4,34,160 లు ముఖ్యమైన అంశములు యీ ప్రతిపాదనలో ఉన్నాయి.

మండవల్లి సమితి గ్రామంలో కాంగ్రెసు సభ

గుడివాడ, జనవరి 6: కైకలూరు తాలూకా మండవల్లి సమితిలోని వేళ్ళ పూడిగ్రామములో హరిజన, హరిజనక్రైస్తవ కాంగ్రెసు సభకు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చి నాయుడు, శ్రీ ఎ. ఆదినారాయణయ్య శెట్టి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎనిగళ్ళ వెంకటేశ్వరరావు, [illegible] కూలి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మాత్రవు గంగాధరరావులు సభలో పాల్గొన్నారు.

గాంధి శతజయంతి ఉత్సవ సందర్భములో ప్రజలు గాంధిజీని స్మరించి వారి సూక్తులను ఆచరించుటకు దీక్ష బూనవలసిందిగాను, ప్రభుత్వం వారు హరిజనాభ్యుదయానికి చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ గ్రామాభ్యుదయమునకుకార్యకర్తలకృషిని ప్రశంసించారు.

వేళ్ళ పూడి గ్రామానికి రహదారి, విద్యుచ్ఛక్తి లేక ప్రజలు బాధలు పడుతున్నారని ఈ ఇబ్బందిని తొలగించవలసినదిగా గ్రామ ప్రజలు పరిషత్ అధ్యక్షులను కోరారు. గ్రామ ప్రజలు నాయకులకు మేళతాళాలతో ఘనమైన స్వాగతం ఇచ్చారు. గ్రామ సర్పంచ్ శ్రీ బాయిరెడ్డి పరప్రసాదరావు నాయకులకు స్వాగతం చెప్పారు. హరిజనులు తేనేటి విందు చేశారు.

గుడివాడ మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీ కోగంటి రాజబాబయ్య జెండా ప్రతిష్ఠావన చేశారు. సభలో శ్రీ కోగంటి రాజబాబయ్య, మున్నబూరి బ్రహ్మానందం, శ్రీ గంగాధరరావు ఉపన్యసించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ బాయిరెడ్డి పరప్రసాదరావు వందనసమర్పణ చేశారు.

అనంతరము రాత్రి రుద్రపాక గ్రామములో జిల్లా పరిషత్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బుచ్చిరామశేషయ్య శ్రేష్ఠి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎనిగళ్ళ వెంకటేశ్వరరావులు నూతన పత్రికలు బహూకరించి సన్మానించి విందు చేశారు.

శ్రీ శ్రేష్ఠి గౌరవార్థము గుడివాడ మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ మున్నబూరి బ్రహ్మానందం విందుచేశారు.

సోంపేట భూమి తనఖా బ్యాంకు డైరెక్టర్లు

సోంపేట, జనవరి 6 : సోంపేట భూమి తనఖా బ్యాంకు ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ దిగువ పేర్కొన్న వారు డైరెక్టర్లుగా ఎన్నికైనారు. శ్రీయుతులు దువ్వాయప్పయ్య వర్మ, బి. రామమూర్తి నాయుడు, ఎ. దానయ్య భిన్నాల లక్ష్మి నారాయణ, అబ్బాయినాయుడు వి. రామమూర్తి నాయుడు, బసవా సత్యనారాయణ, సి. రామస్వామి.

శ్రీ పి. యర్రయ్య వర్మను అధ్యక్షులుగాను శ్రీ ఎ. దానయ్యను ఉపాధ్యక్షులుగాను శ్రీ బి. రామమూర్తి నాయుడును కోశాధికారిగాను ఎన్నుకున్నారు

విద్యుత్ డిపాజిట్టు రేట్లు హెచ్చింపు

బోర్డుపై దావా వేయటానికి స్థానిక రేట్ పేయర్ల సంఘ నిర్ణయం

విజయవాడ, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్ స్టేటు ఎలెక్ట్రిసిటీ బోర్డువారు విద్యుచ్ఛక్తి సెక్యూరిటీ డిపాజిట్టును, కనీస విద్యుచ్ఛక్తి రేట్లను పెంచటం అక్రమమని, వినియోగదారులకు అధిక భారమని, అభిప్రాయపడుతూ దీన్ని ఎదుర్కొటానికి కోర్టులో దావా వెయ్యటానికి నిర్ణయిస్తూ విజయవాడ రేట్ పేయర్స్ అసోసియేషన్ కార్యవర్గం తీర్మానించింది. శ్రీ గుడివాడ పేర్రాజు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఉచితంగా సరఫరా చేసేదాన్ని తగ్గించకుండా అధనపు నీటిపన్ను డిమాండు నోటీసులను జారీ చేసిన విజయవాడ పురపాలక సంఘానికి రిజిస్టరు నోటీసు యివ్వాలని కూడా నిర్ణయించింది.

శ్రీ ఎం. వి. శివశర్మ గృహంలో జరిగిన యీ సమావేశంలో విజయవాడ పట్టణవార్డుల పునర్విభజన యింకా పూర్తి కాలేదు కాబట్టి, దీనివల్ల ప్రయోజనం పొందవలసిన నారు ప్రజలు, వోటర్లు కాబట్టి తుది నిర్ణయం తీసుకునే లోపుగా విజయవాడ రేటు పేయర్ల సంఘాన్ని కూడా సంప్రదించవలసిందిగా పురపాలక సంఘాన్ని ప్రభుత్వాన్ని కోరుతూ పరోక్ష తీర్మానం చేశారు.

—:o:—

పైర్లదొంగకు 18 నెలల తరిసిక్ష

విజయవాడ, జనవరి 6: కృష్ణాపుష్కరం రోజులలో ఇక్కడ ఒకషాపులో పైర్లు దొంగిలించిన పునాదిపాడుకు చెందిన పాత నేరస్తుడు పోతునేని కమలాకరరావుకు స్పెషల్ ఫస్ట్ క్లాస్ రైల్వే మేజిస్ట్రేటు శ్రీ జనాబ్ షరీఫ్ ఐ. హుస్సేన్ 18 నెలల కఠినశిక్ష విధించారు.

విజయవాడ పట్టణ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి పర్యవేక్షణ క్రింద పట్టణ సి. సి. ఎస్. ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సత్యనారాయణ, 3 వ టవును పోలీసు డి. ఎస్. ఐ శ్రీయుతులు వి.వి. రంగారావు, పి. అప్పలరాజుగారల సహాయంతో దర్యాప్తుచేసి నేరస్థుని అరెస్టుచేసి అతనివద్ద 1500 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.

—:o:—

వరంగల్లుజిల్లా కలెక్టరు జిల్లా మేజిస్ట్రేటు అయిన శ్రీ టి. వేదాంతం, ఐ.ఎ.ఎస్. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా లెక్కల నిర్వహణ సూపరింటెండెంట్‌గా నియమితులగుటకుగాను భారతప్రభుత్వ దేశీయాంగ శాఖకు ఆయన సర్వీసులను అప్పగించటం జరిగింది.

సంస్థానాధీశుల కిచ్చిన వాగ్దానాలు త్రోసివేయరాదు

రాజాజీ హితవు భరణాల రద్దు దేశ గౌరవానికి భంగం అని వివరణ

న్యూఢిల్లీ, జనవరి 6 : ఒప్పందాలపవిత్రతను పాటించి, రాజ్యాంగ నిర్మాతలు సంస్థానాధీశులకు రాజభరణాల విషయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చవలసిందని, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"స్వరాజ్య", ఆంగ్లవారపత్రికలో వ్రాస్తూ శ్రీ రాజగోపాలాచారి పై విధంగా విజ్ఞప్తి చేశారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్, జవహర్‌లాల్ నెహ్రూ, లార్డుమవుంట్‌బాటన్, తాము కూడా సంస్థానాధీశులకు ఇచ్చిన వాగ్దానాలను అయన గుర్తు చేశారు.

ఒక ఒప్పందం కుదుర్చుకున్న రెండు పక్షాలలో ఒకపక్షం సార్వభౌమాధికారం గల్గిన ప్రభుత్వం అయినప్పటికి ఒప్పందాల పవిత్రతను పాటించాలని ఆయన అన్నారు. ఒప్పందం ఫలితంగా రెండవ పక్షం ప్రస్తుతం దిగజారిన స్థితిలో వున్నప్పటికీ ఈ ఒప్పందం పాటించటం తప్ప కూడదు, అని ఆయన ఉల్లేఖించారు.

ప్రభుత్వం ఉద్దేశ్యం ఎలా వున్నప్పటికీ కాంగ్రెసువాదులు, ముఖ్యంగా పార్లమెంటులో వున్న కాంగ్రెసు సభ్యులు, రాజ్యాంగ నిర్మాతలు సంస్థానాధిపతులకు ఇచ్చిన వాగ్దానాల ఉల్లంఘనకు జరిగే సన్నాహాలను బలపరచకూడదని రాజాజీ పేర్కొన్నారు.

సర్దార్ పటేల్, నెహ్రూలకు ఏవనిచేయటం ఇష్టం లేదో అటువంటి పనిని కాంగ్రెసువాదులు చేయకూడదు. అని ఆయన పేర్కొన్నారు. జాతి పేరిట ఈ రాజకీయ వేత్తలు పక్షపాతంతోను, తొందరపాటుతోను కాకుండా బాగా ఆలోచించి సంస్థానాధీశులకు రాజభరణాల విషయంలో వాగ్దానాలు చేశారనీ, ఇప్పుడు నెహ్రూ, పటేల్ జీవించి లేరు కనుక, అనుచితం, అగౌరవం అయిన పనిని మనం చేయటానికి వీలు కలిగిందని అనుకోరాదనీ ఆయన అన్నారు.

సంస్థానాధీశులు ఒనగూర్చిన ప్రయోజనానికి ప్రతిఫలంగా చేసిన వాగ్దానమును భంగం చేయటం గౌరవప్రదం కాదన్నారు. కాంగ్రెసువాదులు ఈ వాగ్దాన భంగ ప్రయత్నాన్ని ప్రతిఘటించాలి. గతించిన మహా నాయకుల పట్ల అచంచలమైన గౌరవం కాంగ్రెసు వారికి వుంటే ప్రభుత్వం, దోష భూయిష్టమైన కార్యానికి పూనుకొనుటకు సాహసించలేదు అని రాజాజీ పేర్కొన్నారు.

వాగ్దాన భంగం చేయటం పెద్ద విషయంగా పరిగణించని కమ్యూనిస్టులు తదితరులను ఈ విషయంలో కాంగ్రెసువారు అనుకరించకూడదు.

భారతదేశం ఒప్పందాలను పాటించని దేశంగా చెడ్డ పేరు తెచ్చుకొనకూడదు. రాజ్యాంగంలో నిర్దేశించబడిన ఒప్పందాలను ఉల్లంఘించే జాతిగా భారతదేశం అపకీర్తి కాంచకూడదు.

ఒప్పందాన్ని (సంధి) కాగితం ముక్కగా పరిగణించాలని జర్మనీకి చెందిన కెయిజల్ నిల్‌హెల్మ్ చెప్పినట్టుగా చేయకూడదు. కెయిజరు సిద్ధాంతాన్ని వ్యతిరేకంగా అసువులు అర్పించిన నర్స్‌కెవెల్స్‌నుగుర్తుపెట్టుకొనిమసలు నడుచుకోవాలి.

మండవల్లి సమితి బడ్జెట్ అంచనాలు

సర్వసభ్య సమావేశం ఆమోదం

మండవల్లి, జనవరి 6: మండవల్లి పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ బొప్పన బోగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. 1968—69 సంవత్సరానికి రు 9,85,780 ల వ్యయంతో సవరించిన బడ్జెట్‌ను 1969—70 సంవత్సరానికి రు 9,60,710 ల వ్యయంతో తయారు చేసిన బడ్జెట్ అంచనాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

సమితిగ్రామాలలో ఉపయోగార్థంఆడియో విజయల్ పరికరములు కొనుగోలు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనుమతి కోరుతూ తీర్మానించారు.

దక్షిణ రైల్వే

నోటీసు

రైల్వే ప్రయాణికులు, తమ ప్రయాణపు టికెట్లు యెట్టి కష్టము గాని, ఆలస్యంగాని లేకుండా పొందుటకై సహాయ పడుటకు బుకింగ్ ఆఫీసులు పెద్ద స్టేషనులయందు టికెట్లు జారీ చేయుటకై 24 గంటల కాలమున్ను, చిన్న స్టేషనులయందు రైలు వచ్చుటకు ఒక గంట ముందు సంచియు తెరచియుంచబడును. మరియు బుకింగ్ ఆఫీసులు యే యే గంటలలో తెరచి యుంచబడునదియు స్పష్టముగా తెలియజేస్తూ, బహిరంగముగా అన్ని స్టేషనుల బుకింగ్ ఆఫీసుల వద్ద ప్రదర్శించబడును.

తమ ప్రయాణపు టికెట్లు పొందుటలో ప్రజలు యెట్టి ఇబ్బందులు పొందుచున్నా లేక బుకింగ్ ఆఫీసు వద్ద ప్రకటించబడిన వేళల ప్రకారము సదరు ఆఫీసులు తెరచియుంచకున్నా, వారు ఆవిషయములు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు—3 వారికి—తగిన చర్యలు తీసి కొనుటకై—తెలియజేయగోరడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - చిట్ టెండరు నోటీసు

నెం. 13/68 తేది 30—12—68

ఈ క్రింద తెలుపబడిన పనులకు ఎస్. ఎస్. కాంట్రాక్టు పద్ధతిమీద రిజిస్టర్డ

మార్కెట్ ధరలు

విజయవాడ, జనవరి 6 : ఆంధ్ర ప్రదేశ్‌లో ఆయా మార్కెట్లలోని వివిధ ధాన్యాల, అసరాల ధరలు ఈ విధంగావున్నాయి:

ధాన్యం

లక్కాళ్లు (కొత్తవి)	
విజయవాడ	52—00
మచిలీపట్నం	50—66
కాకినాడ	—
నంబర్లు (కొత్తవి)	
విజయవాడ	—
మచిలీపట్నం	58—66
కాకినాడ	—

మిల్లుబియ్యం

నంబర్లు : విజయవాడ	116—00
మచిలీపట్నం	116—00
అక్కాళ్లు : విజయవాడ	100—00
మచిలీపట్నం	96—00
కాకినాడ కిచిడి	—
అక్కాళ్లు	—

జనపనార

విజయనగరం 1వ రకం	174—15
2వ రకం	168—79
3వ రకం	163—43
అముదాలవలస 1వ రకం	170—66
2వ రకం	160—00
3వ రకం	154—66
కలకత్తా అస్సాంబాటం	—

పేరుశనగ కాయలు

విజయవాడ	108—65
ఆదోని	125—00
కడప	113—00
చిత్తూరు	105—00
అనంతపురం	170—00
విజయనగరం	100—00
నంద్యాల	120—00
అముదాలవలస	104—65

పేరుశనగ పప్పు

విజయవాడ	158—75
నంద్యాల	164—75
ఆదోని	151—00
కడప	147—50
చిత్తూరు	141—00
అముదాలవలస	153—33

పేరుశనగ నూనె

విజయవాడ	330—60
నంద్యాల	317—50
గుంటూరు	337—50
ఆదోని	320—00
చిత్తూరు	300—00
అనంతపురం	325—00
విజయనగరం	317—77
అముదాలవలస	321—66

అపరాలు: కందులు

విజయవాడ	80—00
రాజమండ్రి	—
గుంటూరు	82—00
పార్వతీపురం	80—00

మినుములు

విజయవాడ	90—00
రాజమండ్రి	—
గుంటూరు	100—00
అముదాలవలస	80—00
పార్వతీపురం	85—00

పెసలు

విజయవాడ	90—00
రాజమండ్రి	—
గుంటూరు	92—00
అముదాలవలస	96—00
పార్వతీపురం	106—00

శనగలు

విజయవాడ	85—00
గుంటూరు	78—00
అముదాలవలస	85—00
పార్వతీపురం	95—00

జీడిపప్పు

మోరి—అమెరికన్‌కరం	1000—00
బద్దలు	818—18
ముక్కలు	659—09

బెల్లం-1 వ రకం

అనకాపల్లి	125—00
హిందూపురం	150—00
చిత్తూరు	120—00
తాడేపల్లి గూడెం	—
తుని	120—00

2-వ రకం

అనకాపల్లి	94—50
హిందూపురం	135—00
చిత్తూరు	95—00
తాడేపల్లిగూడెం	—
తుని	105—00

3-వ రకం

అనకాపల్లి	82—00
హిందూపురం	128—00
చిత్తూరు	82—00
తాడేపల్లిగూడెం	—
తుని	90—00

పసుపు-కొమ్ములు

దుగ్గిరాల	380—00
కడప	375—00

పసుపు-దుంపలు

దుగ్గిరాల	387—00
కడప	350—00

పచ్చిమిర్చి-సన్నరకం

విజయవాడ	30—00
రాజమండ్రి	37—00
ఏలూరు	—

లావురకం :

విజయవాడ	20—00
ఏలూరు	—
రాజమండ్రి	—

నువ్వులు

	ఎర్రవి	నల్లవి
తుని	197—33	173—33

చింతపండు

హిందూపురం ఒకటవరకం	225—00
రెండవరకం	200—00
మూడవరకం	175—00
చిత్తూరు	115—00
మదనపల్లి 1 వ రకం	—
2 వ రకం	—

పొగాకు

విజయవాడ (ఉత్తరాది)	300—00

నిమ్మకాయలు-పెద్దవి

విజయవాడ	25—00
తెనాలి	25—00
నెల్లూరు	—
పాలకొల్లు	—

నిమ్మకాయలు-చిన్నవి

విజయవాడ	15—00
తెనాలి	15—00
నెల్లూరు	—
పాలకొల్లు	—

ప్రత్తి

ఆదోని వంగారి	165—00
పారం	—
లక్ష్మి	165—00

ఉల్లిపాయలు

తాడేపల్లిగూడెం (పెద్ద రకం)	45—00
హిందూపురం	50—00
కడప	44—00
నాటురకం	
హిందూపురం	40—00
తిరువూరురకం	
తాడేపల్లిగూడెం	42—50

జొన్నలు

అనంతపురం తెల్లవి	70—00
అనంతపురం పచ్చవి	56—00
గరగపర్రుపేట— పచ్చవి	63—00

నెయ్యి

ఒంగోలు	820—00
గుంటూరు	850—00

మిర్చి

గుంటూరు 1వ రకం	235—00
2వ రకం	215—00
కడప (లావురకం)	170—00
తుని పచ్చవి : 1వ రకం	170—00
2వ రకం	140—00

కొబ్బరికాయలు 1000

విజయవాడ	కొత్తవి	350—00
విజయవాడ	పాతవి	410—00
రాజమండ్రి	కొత్తవి	310—00
రాజమండ్రి	పాతవి	410—00
పాలకొల్లు	కొత్తవి	—
పాలకొల్లు	పాతవి	—

మిల్కు ప్రాజెక్టు

పాలు లీటరు 1 కి	1—00
నెయ్యి కిలో 1 కి	10—00

ఫారమ్

కోడి గుడ్డు 1 కి 'ఎ' గ్రేడ	00—26
'బి' గ్రేడ్	00—24
కోడిమాంసము 1 కిలో	6—00

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, జనవరి 6. శ్రీ కె.జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి, హైదరాబాద్.

తెల్లజొన్నలు	95—100
చప్పిజొన్నలు	65—71
పచ్చజొన్నలు	66—67
పసుపు	290—450
కందులు	88—89
పెర్రకందులు	72—75
పెసలు	95—100
మినుములు	85—90
శనగలు	75—85
ఉలవలు	49—50
బెల్లము	75—110
నజ్జలు	66—72
తయిదులు	61—62
మొక్కజొన్నలు	58—61
మిర్చి	150—220
చింతపండు	120—214
ఉల్లిగడ్డ	35—45
గోధుమలు	140—145
ఎర్రగోధుమలు	
మక్కగోధుమలు	
కుసుమలు	100—103
నువ్వులు	180—206
ఇలాతిపలుకు (చిన్నది)	
ఇలాతిపలుకు (పెద్దది)	160—165
ఆముదాలు	100—101
పెద్దకందిపప్పు	125—131
చిన్నికందిపప్పు	115—120
మినపపప్పు	120—125
పెసరపప్పు	128—130
శనగపప్పు	90—95
సిరిశనగపప్పు	110—120
ధనియాలు	75—88
ఇలాతికాయ	103—105

---:o:---

కెనడా పార్లమెంటరీ ప్రతినిధివర్గం రాక

పాలంలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 6 : భారత్‌లో వారం రోజుల పర్యటన నిమిత్తం కెనడా అప్పర్ అమ్కామన్స్ సభాపతి శ్రీ లూషిలామిరూ నాయకత్వంలో 8 మంది సభ్యులుగల పార్లమెంటరీ ప్రతినిధివర్గం నిన్న ఇక్కడకు వచ్చినది.

పాలం విమానాశ్రయంలో ఈ ప్రతినిధి వర్గంనుంచి లోక్‌సభ సభ్యులు శ్రీ నీలం సంజీవ రెడ్డి, ఉపసభాపతి శ్రీ ఆర్. కె. ఖాదీల్కార్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్ సుభాగ్‌సింగ్, రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ ఆల్వా, ఇంకా పలువురు పార్లమెంటు సభ్యులు స్వాగతం ఇచ్చారు.

కెనడా హైకమిషనరు జేమ్స్ జార్జి, ఆయన సతీమణి, కూడా పాలం విమానాశ్రయానికి హాజరయారు.

కేంద్ర సమాచార మంత్రి శ్రీ కె. కె. షా జనవరి 3వ హైదరాబాదు జూబ్లీ హాలులో దక్షిణ రాష్ట్రాల సమాచార శాఖల మంత్రుల సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రంలో వున్నవారు వరుసగా శ్రీమతి సత్యవాణి (మద్రాసు), శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ (ఆంధ్ర), శ్రీ జెట్టి (పుదుచ్చేరి), శ్రీ షా, శ్రీమతి నందినీ శతపతి (కేంద్ర ఉపమంత్రి)

ఇన్‌స్పెక్టర్ హత్య

సాయుధగుంపు దాడి : పాట్నా జిల్లాలో సంఘటన

పాట్నా, జనవరి 6 : పాట్నా జిల్లాలోని మిల్కిపాల్ వద్ద ఒక రైస్‌మిల్లుపై విద్యుచ్ఛక్తి బోర్డు ఇంజనీరు కొందరు, ఇద్దరు పోలీస్ కానిస్టేబిల్స్, ఒకసబ్ ఇన్‌స్పెక్టర్‌దాడి చేసి తిరిగి వస్తుండగా 200 మంది గుంపు వారిపై దాడిచేసి సబ్‌ఇన్‌స్పెక్టరును హత్య చేశారని ఇక్కడకు అందిన అధికార వార్త వల్ల తెలుస్తున్నది. ఈ సంఘటన మొన్న జరిగింది

విద్యుచ్ఛక్తి దొంగతనం చేసే పారిశ్రామిక కేంద్రాలపై ఆకస్మికదాడి నిమిత్తం విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బందికి సహాయంగా ఈ సబ్ ఇన్‌స్పెక్టర్ వెళ్లారు.

మిల్లుకు సంబంధించిన కొన్ని వస్తువులను తీసుకొని పోలీసు బృందం తిరిగి వస్తుండగా వారిని సాయుధులైన గుంపు మిల్కిపాల్ గ్రామం వద్ద ఎదుర్కొన్నది. గుంపు సబ్ ఇన్‌స్పెక్టర్‌ను అక్కడికక్కడే హతమార్చి వేసింది మిగతా పోలీసులందరూ తప్పించుకొన గలిగారు.

ఈ సందర్భంలో ఇంత వరకు 6 గురిని అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో 144వ సెక్షన్ విధించి, సాయుధ పోలీసులను పంపించారు.

రైలు ప్రమాదం నివారణ

పాయింట్స్‌మన్ చాకచక్యం ఫలితం

మధురై, జనవరి 6 : విరుదునగర్ రైల్వే స్టేషను సమీపంలోని ఒక లెవెల్ క్రాసింగ్ వద్ద డ్యూటీలో ఉన్న ఒక పాయింట్స్‌మన్, నిన్న ఉదయం ఒక రైలుబండి, ప్యాసింజరు బస్సు ఢీకొనే ప్రమాదాన్ని నివారించాడు.

లెవెల్ క్రాసింగ్ గేటు వేసి ఉండగా, ఒక బస్సు గేటును ఢీకొని రైలు బాట పైకి వచ్చిందనీ అప్పుడు, తిరుత్తురైకుండి పోయే రైలు వస్తున్నదని ఈ రైల్వే ఉద్యోగి (పాయింట్స్‌మన్) ఎర్ర జెండా వూపగా, రైలును డ్రైవరు ఆపివేసినట్టు తెలియవచ్చింది

బస్సు డ్రైవరును అరెస్టు చేశారు.

న్యూఢిల్లీ, జనవరి 6 : బీహారులో మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ విజయానికై శక్తివంచన లేకుండా కృషి చేయడానికి నిర్ణయించామని ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అంబికా శరన్‌సింగ్ నిన్న రాత్రి ఇక్కడ చెప్పారు

క్రీడారంగం:

టేబుల్ టెన్నిస్‌లో ఆంధ్ర ప్రదేశ్‌కు ఘనవిజయం

జబల్‌పూర్, జనవరి 6 : నిన్నటితో ఇక్కడ ముగిసిన జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మీర్ ఖాసింఆలీ పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో ప్రపంచంలోని ప్రముఖ టేబుల్ టెన్నిస్ ఆటగాండ్రలో 28 వ వాడయిన ఫరూక్‌ఖోడ్జెజీని వోడించి ఛాంపియన్‌షిప్‌ను సాధించాడు.

నిన్న ఆంధ్రప్రదేశ్‌కు మహత్తరమైన రోజు. పురుషుల సింగిల్స్‌లోనే కాకుండా బాలుర సింగిల్స్, డబుల్స్‌లో కూడా ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్‌షిప్‌ను సాధించుకున్నది. స్త్రీల సింగిల్స్, ఫైనల్స్‌లోను, పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లోను మైసూరు గెలిచింది.

పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో ఖాసిం ఆలీ, ఖోడ్జెజీ 21—14, 16—21, 21—19 18—21, 21—8 స్కోరులో వోడించాడు. డబుల్స్‌లో జయంత్ శాయి కుమార్‌లు కలసి ఖోడ్జెజీ, ఎం. ఎస్. ఛ్యాన్‌లను 21—18, 15—21, 21—16 21—11 స్కోరులో వోడించారు

బాలుర సింగిల్స్‌లో దిలీప్‌రాజు సక్సేనా, మహారాష్ట్రకు చెందిన ఎన్. ఆర్. బాజాను 21—5, 21—15, 21—15 స్కోరుతోను, డబుల్స్‌లో దిలీపరాజు సక్సేనా, మీర్ హైదరాలీలు (ఆంధ్ర) కలసి కె. ఎం. జె. కపాడియా, దీప్తిమాయి ముఖర్జీలను 21—17, 21—6, 21—10 స్కోరుతోను వోడించారు.

స్త్రీల సింగిల్స్‌లో ఉషాసుందరగాజు (మైసూరు) [illegible] 2—2, 20—22, 21—15, 21—17 స్కోరుతో వోడించింది. డబుల్స్‌లో ప్రిస్కా రోసారియో, కైటీ ఛార్జ్‌మన్‌లు (మద్రాసు) మంజులాసింగ్, ప్రమీలా (ఢిల్లీ) [illegible] 21—10, 21—14 22 24 21—11 స్కోరులో వోడించారు.

వాలీబాల్ ఫైనల్స్‌లో ఆంధ్ర

తిరువేంద్రం, జనవరి 6. ఇక్కడ జరుగుతున్న 17 జాతీయవాలీబాల్ పోటీలలో స్త్రీల, పురుషుల వర్గాలలో పంజాబ్, ఆంధ్రప్రదేశ్ జట్లు ఫైనల్స్‌కు చేరుకొన్నాయి.

పురుషుల సెమీ ఫైనల్స్‌లో పంజాబ్ జట్టు సర్వీసెస్‌ను 15—7, 15—12, 12—15, 15—8 స్కోరులోను, ఆంధ్రప్రదేశ్ జట్టు ఉత్తరప్రదేశ్‌ను 15—16, 15—13, 15—3 స్కోరులోను వోడించాయి.

స్త్రీల సెమీ ఫైనల్స్‌లో పంజాబ్‌జట్టు హర్యానాను 15—11, 15—4, 15—1 స్కోరులోను, ఆంధ్రప్రదేశ్ జట్టు కేరళను 15—11, 12—15, 6—15, 15—3 స్కోరులోను వోడించాయి.

కేరళజట్టు హర్యానాను 15—12, 15—11, 15—7 స్కోరులో వోడించి తృతీయ స్థానంలో వచ్చింది.

గోపరాజు ట్రోఫీ విజయవాడ కోల్ట్సు కైవసం

గుంటూరు, జనవరి 6: శనివారము నాడు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన 6 వ గోపరాజుప్రసాద్ స్మారక క్రికెట్ ఫైనల్స్‌లో విజయవాడ కోల్ట్సు XI గుంటూరు కోల్ట్సు జట్టును 50 పరుగుల తేడాతో వోడించి ట్రోఫీ గెల్చుకున్నది. విజయవాడ కోల్ట్సు జట్టులో ఎస్ వెంకట్రావు బ్యాటింగ్ అద్భుతంగా చేసి స్కోరు పదివడిగా ముందుకు నడిపారు. గుంటూరు జట్టు 61 పరుగులు చేసి అంతా అవుటు అయ్యారు.

స్కోరు విజయవాడ కోల్ట్సు 111 (ఎస్ వెంకట్రావు 33, ఎస్. రమణ 27 కొండలరావు 5 కి 39, యం. వి. యస్ 3 కి59, గుంటూరు కోల్ట్సు61 (మోహన్‌ప్రసాద్ 16 (ఎస్. వెంకట్రావు 6 కి23 హెచ్. రామస్వామి 2 కి 15).

సాయంత్రము బహుమతి ప్రదానము జరిగినది. శ్రీ పి ఎస్. వెంకటేశ్వరరావు (ఆంధ్ర క్రికెట్ సంఘ కార్యదర్శి అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. సి. నాయర్ బహుమతిప్రదానంచేశారు విజయవాడలోని యువ ఆటగాడు ఎస్ చంద్రశేఖర్‌కు ప్రత్యేక బహుమతి లభించినది. శ్రీ డి. కుమార్ వందన సమర్పణ చేశారు.

గుంటూరులో జరిగిన గోపరాజు ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలో విజయవాడ కోల్ట్సు జట్టు గెలుపొందింది ఆదాయపు పన్ను శాఖ ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీఎం సి నాయర్ విజయవాడ [illegible] ఎస్ వోను బహుమతి ట్రోఫీని అందజేశారు

ప్రవీణ్‌కుమార్ కొత్తరికార్డు

బెంగుళూరు, జనవరి 6. ఇక్కడ జరిగిన అఖిలభారత అథెలిటిక్ పోటీలో ప్రవీణ్‌కుమార్ గుండు విసరడంలో నిన్న కొత్త జాతీయ రికార్డు నెలకొల్పాడు. అతడు 65.72 మీటర్లు దూరం విసిరాడు. యిదివరలో రికార్డు 64.14 మీటర్లు. ఈరికార్డుకూడా ప్రవీన్‌కుమార్‌దే అయితే కొత్త రికార్డును అధికారికంగా ధ్రువీకరించవలసివున్నది.

ప్రేమ్‌జీ: లాల్‌పై నటాసే విజయం

మద్రాసు, జనవరి 6: జాతీయ హార్డ్ కోర్ట్ టెన్నిస్ పోటీలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో రుమేనియా ఆటగాడు ఇలీనటాసే నిన్న భారతీయ ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్‌ను 4—6, 6—2, 6—3, 7—5 స్కోరుతో వోడించాడు. వీరిరువురి ఆట రెండు గంటల సేపు జరిగింది.

పురుషుల డబుల్స్‌లోకూడా నటాసే బృందం గెలిచింది.

స్త్రీల సింగిల్స్ ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన శ్రీమతి ఆలిస్‌టిమ్ రుమేనియాకు చెందిన మిస్ జాడిత్ ది బాల్‌సు 4—6, 6—1, 6—3 స్కోరుతో వోడించింది.

జూనియర్ సింగిల్స్ ఫైనల్స్‌లో ఆనంద్ అమృతరాజు ఎస్. ఎస్. మీనన్‌ను 6—2, 6—1, స్కోరుతో వోడించారు.

విద్యార్థుల క్రమశిక్షణకు యూనివర్శిటీలదే బాధ్యత

కొఠారీ ప్రకటన : విద్యావిధానం మెరుగుదలకు నాల్గు ఆవశ్యక అంశాల వివరణ

లక్నో, జనవరి 6. విద్యార్థులలో క్రమశిక్షణ నెలకొల్పటంలో విశ్వ విద్యాలయాలు ప్రధానంగా బాధ్యత వహించాలనీ, విద్య విధానాన్ని పూర్తిగా మార్పు చేయాలంటే, విద్యలో శ్రేష్ఠత, అవుచిత, విజ్ఞానాభివృద్ధి కార్యక్రమాలలో యూనివర్శిటీ అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పాల్గొనగలరు. విశ్వవిద్యాలయ వ్యవస్థలో తీవ్రమైన మార్పులు, శీఘ్రమైనగు అంశాలు చాలా ముఖ్యమని, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ డి ఎస్ కొఠారీ మొన్న యిక్కడ పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయాలలో శాంతిభద్రతల సమస్యను ప్రస్తావించి, పరిస్థితి క్షీణించకుండా విశ్వవిద్యాలయాలు అన్నివిధాలా చేయదగిన కృషిఅంతటినీ చేయవలసి వుంటుందనీ, హింసాపూరితమైన పరిస్థితి రాకుండా చూడటం అవశ్యకమనీ అన్నారు.

పరిస్థితి ఎప్పుడయితే క్షీణిస్తుందో అప్పుడు శాంతి భద్రతల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకొనవలసి వుంటుందని, విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ కోఠారీ అన్నారు.

అయితే శాంతిభద్రతలకు క్రమశిక్షణా రాహిత్యానికి బేధం గ్రహించవలసి ఉంటుంది. చేతలలో దవుర్జన్యం శాంతి భద్రతలకు సంబంధించిన విషయం అవుతుంది.అన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షుల రెండురోజుల సమావేశానికి డాక్టర్ కొఠారీ హాజరైనారు.

విద్యావిధానంలో ఆమూలాగ్రమైనమార్పు తీసుకొని రావటానికి, నాల్గు అంశాలు—శ్రేష్ఠత, అవుచిత, విద్యార్థులు, అధ్యాపకులు కార్యకలాపాలలో కలసి పాల్గొనటం వ్యవస్థీకరణ—చాలా ప్రధానం అని ఆయన పేర్కొన్నారు

పోస్టుగ్రాడ్యుయేటుస్థాయిలో వివిధ యూనివర్శిటీల మధ్య ఫలవంతమైన సమన్వయం చేకూర్చటం ద్వారా శ్రేష్ఠతసాధనకు మంచి దోహదం కాగలదన్నారు. నిర్దిష్ఠ విషయాలలో (సబ్జెక్టులు) అత్యుత్తమ విద్యార్థులను, అత్యుత్తమ అధ్యాపకులను సమన్వయ పద్ధతిలో ఒక చోటకు చేర్చాలని ఆయన సూచించారు

ఈ విధంగా యూనివర్శిటీలకు, స్కూల్ షిప్‌వంటి సహాయాలు ప్రభుత్వం నుంచి ఇతోధికంగా లభించుటకువీలయి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగుదలకు తోడ్పడుతుంది.

అవుచితి గురించి మాట్లాడుతూ, విద్యార్థులకు ఆసక్తిదాయకం, సముచితం అయిన విజ్ఞానం అందజేయటం అవశ్యకంలనీ, దేశంలో పేదరికాన్ని, బాధలను, దేశాభ్యుదయానికి వినియోగించుకొనవలసిన అభివృద్ధికగల సావకాశాలను వారికి బాగా అవగాహన అయేట్టు చేయాలనీ శ్రీ కొఠారీ వివరించారు.

ఉపాధ్యాయులను,విద్యార్థులను కూడాయూనివర్శిటీలో సీనియర్, జూనియర్ సభ్యులుగా పరిగణించి విజ్ఞాన సమార్జన కార్యకలాపాలలో వారు భాగస్వాములుగా పరిగణించబడాలి. పాఠ్యప్రణాళిక, శిక్షణ మున్నగు విషయాల చర్చలలో ఉభయులూ పాల్గొనవలెను.

వ్యవస్థీకరణ విషయం చెప్తూ, యూనివర్శిటీలు యీ కొత్త పద్ధతిలో సరిగా పనిచేయుటకు వ్యవస్థలో తగిన తీవ్రమైన మార్పులు చేయటం అవసరంఅని అన్నారు. విద్య, జాతిమనుగడ రెండూ ఒకటి లేకపోతే మరొకటి సాధ్యంకాని విషయాలు అనగా దేశభవిష్యత్తు విద్యలో మనంసాధించే అభివృద్ధి పైనే పూర్తిగా ఆధారపడి వుంటుంది. ఈ విషయంలో యూనివర్శిటీలకు కీలక ప్రాధాన్యం వున్నది. అవి జ్ఞానతృష్ణ తీర్చుటకు కృషి చేసే వారికి నిలయాలు.

దీనికంతకూ యూనివర్శిటీలు తగినట్టుగా వ్యవస్థీకృతం కావాలి. యూనివర్శిటీలకు సమర్థులైన వైస్—ఛాన్సిలర్‌లు, విద్యారంగంలో యువకులైనవారు వుండాలి.

క్రొత్త పామాలివ్ షేవ్ బ్రష్ మీ క్షౌరమునకు ఎక్కువ సుఖమును చేకూరుస్తుంది



ఇదుగో సొగసైన కొత్త బ్రష్ పట్టుని పదుగుతో అద్భుతంగా పనిచేస్తుంది! ప్రత్యేకంగా తయారుచేయబడిన ఈ నైలాన్ అతి మృదువైనవి మరియు ఎక్కువ వదుగును కలిగించుటకు అనుకూలించే సరియైన విధంగా ఆమర్చబడినవి. సులభంగా పట్టుకొనుటకు అనువుగా పిడి ఊపొందించబడింది. రేపటి నున్నటి సుఖకరము మీ నేడే పామాలివ్ షేవ్ బ్రష్‌ను తీసుకోండి!

PSB.G 2 TL

మరియు స్క్రిప్టనగేరు, ప్రొపెల్లర్ మరియు
డేవిడ్ బ్రౌన్ గేర్ బాక్స్, స్టార్న్ గేరు మరియు ప్రొపెల్లర్—ఇవి
అన్నియు గ్రీవ్స్ సమూహములో పుట్టిపెరిగిన బిడ్డలు, ఉత్కృష్టతకు పేరు పొందిన గ్రీవ్స్ వారి పేరు, లోకేశ మంతయు సర్వీస్ కేంద్ర ముల సహాయ ముకలిగి నవి.

ఒకే చోట, ఒకే బాధ్యత—ఇంత కన్న ఏమిసౌకర్యము కావలెను?

గ్రీవ్స్ మూడు మరలు ఒకే పేకేజీలోవచ్చును

మీ పడవకు మరలు బిగించండి!

GREAVES

అమ్మకము, సర్వీసు చేయువారు :
గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లిమిటెడ్
బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాస్, అహమదాబాద్, అసంసోల్, జయపూర్, కాన్పూర్, బెంగళూరు, కోయంబత్తూరు, హైదరాబాద్, భువనేశ్వర్, మర్మగావ్, పాట్నా, గౌహతి RH-M 68-12 TEL

సౌమ్య ఉగాది సంచిక

ఆంధ్రపత్రిక సౌమ్య ఉగాది సంచిక ఉగాది పండుగ నాటికి వెలువడగలదు. కాబట్టి సాధ్యమైనంత త్వరలో తమ రచనలను పంపవలసిందిగా రచయితలను, చిత్రకారులను కోరుచున్నాము.

- సంపాదకుడు

Printed and Published for Nageswar [illegible] Estates Private Ltd. by [illegible] Krishna at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor [illegible] Sambhu Prasad
Phone Vijayawada 5667 5226.